ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543 ★★★ Telephone: 4545

స్వతంత్ర జీవనాన్ని స్వేచ్ఛా వ్యాపారాన్ని
సంపూర్ణ ప్రజాస్వామిక సురాజ్యాన్ని
వాంఛించే ఆంధ్రులకు శుభవార్త!
వాహిని
22-12-1966 గురువారంనుండి స్వతంత్ర పార్టీ దినపత్రికగా వెలువడుతుంది.
ప్రతి చోట ఏజంటు కావలెను.
మేనేజరు: "వాహిని" స్వతంత్రపార్టీ దినపత్రిక, రాజగోపాలాచారి వీధి, బకింగ్‌హామ్ పేట పోస్టు, విజయవాడ-2

122217

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

వరాన్వేషణ యాత్ర

లండన్, డిసెంబర్ 13— ఇక్కడ ఒక క్లబ్ వున్నది. ఈ క్లబ్‌లోని సభ్యులెవరంటే, పెండ్లికాని అమ్మాయిలు, వితంతువులు, భర్తలను విడాకులిచ్చిన సుందరీమణులు. వీరందరు మొన్న మంచిభర్తలను ఎన్నుకుందామని రెండు బస్సులలో బయలుదేరి ఒక పల్లెటూరుకు చేరుకున్నారు. కాని, పాపం వీరిలో ఎవ్వరికి నచ్చిన పురుషుడు ఆ గ్రామం మొత్తంలోనే లభించలేదట. అలాగే వీరుకూడా ఆ గ్రామంలోని బ్రహ్మచారు లెవ్వరికీ నచ్చలేదట!

సంపుటి 7 :: సంచిక 163 | విజయవాడ, డిసెంబర్ 14, 1966 బుధవారం | 6 పేజీలు :: 10 పైసలు

రాజమండ్రిలో 18 వ తేదీన డెల్టా ప్రాంతం కలెక్టర్ల సమావేశం

రైస్ మిల్లర్ల సమస్యలు పరిశీలించి తగు నిర్ణయాన్ని తీసుకొనదగునని ముఖ్యమంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 13—

రాజమండ్రిలో ఈ నెల 18వ తేదీన జరుగనున్న డెలా జిల్లా కలెక్టర్ల సమావేశంలో తమ కోర్కెలు పరిశీలింపబడేటంత వరకు ధాన్యం కొనుగోలు నిలుపుదలను కొనసాగించాలని తూర్పు గోదావరి జిల్లా రైస్ మిల్లర్లు నిర్ణయించారు.

తూర్పు గోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ జె. వి. శర్మ ఈ విషయాన్ని ప్రకటించారు.

మిల్లర్ల ప్రతినిధులతో ముఖ్యమంత్రి నేటి ఉదయం చర్చలు జరిపారని, సివిల్ సప్లయిస్ కమిషనర్ ఈ చర్చలకు హాజరయ్యారని ఆయన తెలియచేశారు.

మిల్లర్ల తరపున అధ్యక్షుడు శ్రీ వై. నారాయణమూర్తి, కార్యదర్శి శ్రీ శర్మ, రాజమండ్రి శ్రీయుతులు దంటు భాస్కరరావు, వడ్డి ముత్యాలరావు, పల్లా వెంకట్రావు రావు, ప్రభృతులు ఈ చర్చలలో పాల్గొన్నారు.

మిల్లర్ల కోర్కెలను ముఖ్యమంత్రి సావధానంగా ఆలకించి, ఈ సమస్యను పరిశీలించి ఈనెల 18 వ తేదీన జరిగే డెల్టా జిల్లాల కలెక్టర్ల సమావేశంలో మిల్లర్లకు న్యాయం జరిగే పద్ధతిగా చూడవలసిందిగా సివిల్ సప్లయిస్ కమిషనర్ డైరెక్టరు అధికారులకు ఆదేశించారని శ్రీ శర్మ తెలియజేశారు.

ఈ రోజున నవంబరు 21 వ తేదీన గైకొన్న నిర్ణయానికి మిల్లర్లు కట్టుబడి వుండగలరని, ధాన్యం కొనుగోలు నిలుపుదలను కొనసాగించగలరని శ్రీ శర్మ ప్రకటించారు.

ప్రస్తుతం మిల్లర్ల వద్ద ఉన్నమొత్తం బియ్యాన్ని కేవలం అయిదు పేలు టన్నుల మాత్రమేనని, కాని ఈ నెల అవసరాలకు అన్ని వేల టన్నుల బియ్యం అవసరమని అన్నారు. ప్రస్తుత బియ్యంలో అధికభాగం రెండవ రకం బి. టి, వెరైటికి చెందినదని ఆయన పేర్కొన్నారు.

పుష్ కార్యక్రమాన్ని కలెక్టర్లు తమ పరిధి చేసుకుంటున్న బియ్యానికి సంబంధించి నిర్ణయించిన కాలాన్ని అవసరంగా తీసుకొన్న కొరత ప్రాంతాలలోని డీలర్ల నుండి పోటీకి తట్టుకొనలేని కారణంగా మొదటి పంటను కొనుగోలు చేయడం గాని లేదా ధాన్యాన్ని మరపట్టడం గాని, మిల్లర్లు చేయలేదని పరిస్థితి ఇదే విధంగా కొనసాగే పక్షంలో మిగతా జిల్లాలలోని వినియోగదారులు బియ్యం సప్లయిల కొరత ఏర్పడొచ్చనవలసి వస్తుందని శ్రీ శర్మ హెచ్చరించారు.

కేరళకు ఆంధ్ర బియ్యం: చర్చలకు గవర్నరు సలహాదారు హైదరాబాదు రాక

కేరళకు ఆంధ్రప్రదేశ్ వాగ్దానంచేసిన 40 లక్షల టన్నుల బియ్యాన్ని శీఘ్రగతిని కేరళకు సరఫరాచేసే అవకాశాలను గురించి చర్చించి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో చర్చలు జరిపే నిమిత్తం కేరళ గవర్నరు సలహాదారు శ్రీ ఎస్. ఇ. ఎస్. రామలింగం నేటి ఉదయం హైదరాబాదు బయలుదేరారు.

విమానాశ్రయంలో శ్రీ రామలింగంగారి పత్రికల వారితో మాట్లాడుతూ, ఆంధ్రనుంచి కేరళకు బియ్యం సరఫరా కావడం ప్రారంభించిన మరుక్షణంలో, రాష్ట్రంలో ఏర్పడిన తాత్కాలిక బియ్యం సప్లయిల కొరత తీరిపోగలదని శ్రీ రామలింగంగారి పేర్కొన్నారు. వాగ్దానం చేసిన వాటిలో మూడువేల టన్నుల బియ్యం మాత్రమే ఇంతవరకు ఆంధ్రనుంచి కేరళకు చేరినట్లు ఆయన తెలియజేశారు.

కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, స్టేట్ మంత్రి శ్రీ ఎ. గోవిందమీనన్‌లను విన్న తాను ఎర్నాకులంలో కలసి కేరళలోని ఆహార పరిస్థితిని గురించి వివరించివున్న శ్రీ రామలింగంగారి తెలియజేశారు.

కోయంబత్తూరు వెడుతున్న శ్రీ సుబ్రహ్మణ్యం ఆంధ్ర ముఖ్యమంత్రిని కూడా కలుసుకుని కేరళకు సత్వరమే బియ్యాన్ని తరలించవలసిన అవసరాన్ని గురించి తెలిపారని శ్రీ రామలింగంగారి పేర్కొన్నారు.

కేరళలోని ఆహార పరిస్థితి గురించి చర్చించేనిమిత్తం తొమ్మిది జిల్లాల కలెక్టర్ల సమావేశం ఈ నెల 16 వ తేదీన త్రివేంద్రంలో ఏర్పాటుచేయబడినట్లు శ్రీ రామలింగంగారి తెలిపారు.

ఇండియాకు కెనడా సాంకేతిక సహాయం

అట్టావా, డిసెంబర్ 13— ఇండియాకు కెనడా సాంకేతిక సహాయాన్ని వార్షిక సహాయ కార్యక్రమంలో ఒక భాగంగా పరిశీలించగలమని ప్రధాని లెస్టర్ పియర్సన్ విన్న కానడా కరకో చెప్పారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ ఈ కార్యక్రమంపై త్వరలో అనౌపచారిక చర్చలు జరుగగలవని ఆయన అన్నారు.

లోకంతీరు

"ఇవాళ కొత్త విధానాలతీరక ఒక్కటైనా లేదు, ఇదేం చేయగలమ్మా?"

500 కోట్ల లక్ష్యంతో పబ్లిక్ సేవింగ్స్ బ్యాంకు

ఆర్థికశాఖ ఆధ్వర్యాన ఏర్పాటుచేయాలని అధికారుల సంఘం సిఫారసు

న్యూఢిల్లీ, డిసెంబరు 13 —

పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకుల పునర్వ్యవస్థీకరణతో పాటుగా అయిదు సంవత్సరాల కాలంలో రు. 500 కోట్ల మేరకు పనరులుపెంచే లక్ష్యంతో ఒక ప్రభుత్వ సేవింగ్స్ బ్యాంకును నెలకొల్పాలని అధికారుల సంఘం సిఫారసు చేసింది.

ప్రభుత్వ అనుమతి క్రింద ఈ బ్యాంకును ఆర్థిక మంత్రిత్వశాఖ నిర్వహించాలని కూడా కమిటీ సూచించింది. బ్యాంకు నిర్వహణకు తగిన పాలనా యంత్రాంగం, తగిన అధికారాలను కూడా సమకూర్చాలని, లేదా స్వతంత్ర ప్రణాళికగల కార్పొరేషన్‌గా ఈ బ్యాంకును నిర్వహించాలని కమిటీ సిఫారసు చేసింది.

సేవింగ్స్ కార్యక్రమాన్ని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పోస్టాఫీసులను జేవడ్డడం కమిటికి ఏమంత ఆదరణీయంగా కన్పించకపోయినా, సేవింగ్స్ కార్యక్రమ నిర్వహణకు ప్రభుత్వ సేవింగ్స్ బ్యాంకును నెలకొల్పాలని కమిటీ సూచించింది.

ఇంకేమీకాకుండా ప్రస్తుతం నెలకొల్పబడిన ప్రభుత్వ సేవింగ్స్ బ్యాంకు ప్రజలకు ఇతరత్రా సౌకర్యాలు కలుగజేయాలని, అదనపు పర్యవసులను నిర్వహించాలని కమిటీ పేర్కొన్నది. పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంకును తంతి, తపాలా శాఖలలో వేర్వేరుగా పునర్వ్యవస్థీకరించాలని సూచించడం జరిగింది. ప్రభుత్వ సేవింగ్స్ బ్యాంకు సేవింగ్స్ లక్ష్యాన్ని రు. 500 కోట్లుగా కమిటీ నిర్ణయించింది. బ్యాంకు నెలకొల్పబడిన మొదటి అయిదు సంవత్సరాల కాలంలో ఈ లక్ష్యాన్ని సాధించడం జరగాలని కూడా కమిటీ సూచించింది.

ప్రస్తుతం నెలకొల్పాలని ప్రతిపాదించిన ప్రభుత్వ సేవింగ్స్‌బ్యాంక్, పునర్వ్యవస్థీకరించబడిన పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంక్ అభివృద్ధి విధానంగా వేసవల్ సేవింగ్స్ అర్జనై జేషన్‌ను లీనం చేయాలని కమిటీ సిఫారసు చేసింది.

అధికారుల సంఘం చేసిన ఈ సిఫారసులపై ఆర్థికమంత్రిత్వశాఖ ఇంకా ఎట్టి నిర్ణయం గైకొనలేదు.

కాని కాలగమన ప్రణాళికలో పన్నుమొత్తాలు పొదుపులక్ష్యంకు, 1000 కోట్లుసాధించబడగలవని అధికారవర్గాలవారు గట్టిగా విశ్వసిస్తున్నారు. మూడవ ప్రణాళికలో సేవింగ్స్ లక్ష్యం రు. 800 కోట్లయితే, వాస్తవంగా రు. 674 కోట్లు మాత్రమే సేకరించడం జరిగింది.

చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను తిరిగి పరిశీలించాలని, ప్రజలకు పోస్టాఫీసులవద్ద అదనపు సౌకర్యాలు కలుగజేయాలని తల్యార్‌ఖాన్ కమిటి చేసిన సిఫారసులను గురించి క్రమక్రమం ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

గవర్నర్ శ్రీ గిరి ఆదర్శం

జ్ఞానమిధి సేకరణకు రెండు గంటల పాదయాత్ర

బెంగుళూరు, డిసెంబర్ 13.మైసూర్ గవర్నర్ శ్రీ వి.వి. గిరి విద్య నగరంలో రెండు గంటలపాటు పాదయాత్ర జరిపి, వీ హాల్, ఉత్తర ప్రదేశ్ జ్ఞానమిధికుల సహాయార్థం విరాళాలను సేకరించారు. దాదాపు 2,500 రూపాయల విలువగల వీరెణ, దుప్పట్లు, పోతులు, వస్త్రాలు, ఇతర వస్తువులు వసూలైనవి.

అనేక ప్రసిద్ధ వస్త్ర వ్యాపారులు కొన్నింటి వస్తువులను విరాళ విద్యగమని వాగ్దానం చేశారు.

విరాళంగా లభించిన దుప్పట్లలో అధిక భాగాన్ని సంధి వర్తక సంఘం వారు దానం చేశారు. కొందరు వర్తకులు విద్యుత్ ఇవ్వగలమని చెప్పారు.

వలంటీర్ల బృందం ద్వారా నగరంలో విరాళాల సేకరణ ఉద్యమాన్ని కొనసాగించడానికి సంకల్పించారు.



తలకు మించిన బరువు

ఎన్నికలలో కాంగ్రెసును ఓడించడం ద్వారా ఇండియాను "ఇండియా"కు తిరిగి అప్పగించాలని ఢిల్లీలో జరిగిన స్వతంత్ర పార్టీ నాల్గవ సదస్సులో రాజాజీ ఉద్బోధించారు.

అధికాహారోత్పత్తికి సర్వతోముఖంగా కృషి

గుజరాత్ రైతులసభలో ప్రధాని ఉద్బోధ

తిండిగింజల సహాయానికి షరతులను ఇండియా ఆమోదించజాలదని స్పష్టీకరణ

ధాజీ (గుజరాత్), డిసెంబర్ 13—

ఆహారం విషయంలో స్వయం సమృద్ధిని సాధించడానికి మాత్రమేగాక ఎగుమతికి కూడా అవసరమైన ఆహారాన్ని ఉత్పత్తికి సర్వతోముఖంగా కృషిచేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు విజ్ఞప్తి చేశారు.

ఇండియా వంటి అత్మగౌరవంగల స్వతంత్ర దేశం ఆహార పదార్థాల సరఫరాకు విదేశం విధించే షరతులను అంగీకరించజాలదని ఆమె ప్రకటించారు.

కాజకోట జిల్లా పంచాయతీ, రాజకోట జిల్లా సహకార సంఘాల యూనియన్‌ల సంయుక్తంగా ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో ప్రసంగిస్తూ గత రెండేళ్ళలో మనము నేర్చుకొన్న పాఠాలను బట్టి మన శక్తిని సవరుకుంటు ఆహారోత్పత్తిని శీఘ్రగతిని పెంపొందించుకొనడానికి వినియోగిస్తున్నామని ఆమె ఉద్ఘాటించారు.

ఆహారంకోసం ఇతర దేశాలను యాచించడం మంచిదికాదని చెబుతూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇంకా ఇలా పేర్కొన్నారు:

"ఇప్పటివరకు ఎక్కువ కష్టం లేకుండానే ఆహార పదార్థాలను మిత్ర దేశాలనుంచి దిగుమతి చేసుకొంటున్నాము. అయితే దేశంలో కొన్ని ప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడిన దృష్ట్యా మన ఆహార అవసరాలు ఎక్కువకావడంతో ఈ దేశాలు మనకు ఇచ్చే సహాయానికి కొన్ని షరతులు పెట్టడానికి ప్రయత్నిస్తున్నవి.

"ఈ పరిస్థితులలో కేవలం స్వయం సమృద్ధి సాధించడానికి మాత్రమేగాక, ఇతర దేశాల ఎగుమతులకుకూడా పరిపోయే విధంగా ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి తీవ్ర కృషి జరగాలి.

"గాంధీజీ, జవహర్‌లాల్ నెహ్రూలు చూపిన బాటలో నడవడం నుండి ఇండియా విడనాడబోదు. ఈ లక్ష్యాన్ని సాధించడమే మన కర్తవ్యం"

చతుర్థ ప్రణాళిక

చతుర్థ ప్రణాళికను గురించి శ్రీమతి ఇందిరా గాంధి ప్రస్తావిస్తూ, ఇండియా పెద్ద దేశం కాబట్టి ప్రణాళిక కూడా పెద్దది వుండక తప్పదని ఆమె అన్నారు.

ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు జాతి ప్రయోజనాలకు అనుగుణంగా వుండగలవని

(మిగతా 3 వ పేజీలో)

సత్వరమే ఫిజీ దీవులకు స్వాతంత్ర్యం

బ్రిటన్‌కు జనరల్ అసెంబ్లీ విజ్ఞప్తి

న్యూయార్క్, డిసెంబర్ 13 —

ఫిజీకి ఎట్టిజాప్యం లేకుండా స్వాతంత్ర్య ప్రదానం చేయాలని జనరల్ అసెంబ్లీ విన్న బ్రిటన్‌కు విజ్ఞప్తి చేసింది.

పరిస్థితిని పరిశీలించడానికి ఫిజీ దీవులకు రాజ్యాంగ సమితి ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలని కూడా జనరల్ అసెంబ్లీ సిఫారసు చేసింది.

ఈ తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో 78 అనుకూలంగాను, ఆరు దేశాలు వ్యతిరేకంగాను ఓటు చేయగా 17 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

డాక్టర్ డి.ఎస్. రెడ్డి

1967కు అంతర్విశ్వవిద్యాలయ సంఘాధ్యక్షునిగా నియామకం

సుప్రీంకోర్టు తీర్పు ద్వారా విజయాన్ని సాధించినందుకు ఉస్మానియా వైస్-ఛాన్సలర్‌కు ప్రముఖుల అభినందనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 13—

ఉస్మానియా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి 1967 వ సంవత్సరానికి అంతర్విశ్వ విద్యాలయ సంఘాధ్యక్షులుగా నియమితులైనారు.

వైస్-ఛాన్సలర్లు వరుస ప్రకారం ఈ పదవిని నిర్వహిస్తారు.

డాక్టర్ రెడ్డికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, విదేశాలనుంచి వందలకొలది అభినందన సందేశాలు వచ్చాయి. విశ్వవిద్యాలయ స్వయం నిర్ణయాధికార పరిరక్షణలో సుప్రీంకోర్టు తీర్పుద్వారా విజయాన్ని సాధించినందుకు ఆయన ప్రశంసలు పొందారు.

మద్రాసు విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి ముదలియార్ ఒక టెలిగ్రాములో విద్యా స్వాతంత్ర్యం అమూల్యమైనదన్న విషయాన్ని విరూపించగలిగినందుకు డాక్టర్ రెడ్డికి తన హృదయపూర్వక కృతజ్ఞతాభి వందనాలు తెలిపారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ వైస్-ఛాన్సలర్ శ్రీ ఎస్. గోవిందరాజులు తన సందేశంలో ఇలా పేర్కొన్నారు:

"డాక్టర్ రెడ్డి అప్పీలుపై సుప్రీంకోర్టు తీర్పు న్యాయవిర్యహణపట్ల కోల్పోతున్న విశ్వాసాన్ని పునరుజ్జీవింప చేసింది.

"ధర్మం గోవు వంటిదని మన ప్రాచీనుల విశ్వాసం. దానికి మూడు పాదాలు పోగా నాల్గవది మాత్రమే మిగిలి వున్నది. అందు చేతనే నాల్గవంతు ధర్మానికి చోటు వుండగలదని నేను ఆశిస్తున్నాను."

ప్రసిద్ధ విద్యావేత్త ఎ. ఎ. ఎ. ఏలీ ఇలా పేర్కొన్నారు:— "ఒక వ్యక్తికి, అధిక సంఖ్యాక వర్గానికి మధ్య సుప్రీంకోర్టు న్యాయాన్ని పరిరక్షించ గలగడం ముదావహం".

శ్రీ బెజవాడగోపాలరెడ్డి కూడా డాక్టర్ రెడ్డి విజయాన్ని హర్షిస్తూ ఒక టెలిగ్రాము పంపారు.



1966 డిసెంబర్ 14 బుధవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మార్గశిర శుద్ధ విదియ
విదియ: ఉ॥ 7.09 పూర్వాషాఢ: సా॥ 3.55
వర్జ్యం: రా॥ 12.14 నుంచి 1.54 వరకు

1966 డిసెంబర్ 15 గురువారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మార్గశిర శుద్ధ తదియ
తదియ: ఉ 7.32 ఉత్తరాషాఢ: సా॥ 5.00
వర్జ్యం: రా॥ 9.13 నుంచి 10.55 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

ఎన్నికల వాగ్దానాలు

తక్కిన చిల్లర మల్లర పార్టీలవలె కాక, ఒక నిర్దిష్టమైన ఎన్నికల ప్రణాళికను ప్రతిపాదించడం స్వతంత్రపార్టీలోని విశేషం. తాను అధికారానికి వస్తే ప్లానింగ్ కమిషన్‌ను, ప్రణాళికలను, పర్మిట్ల, లైసెన్సుల పద్ధతిని రద్దుచేస్తానని అది వాగ్దానం చేస్తున్నది. అంటే ప్రభుత్వపు జోక్యానికి ఏ విధమైన ఆస్కారం లేని స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతాన్ని అది ప్రజలకు ఎర చూపుతున్నదన్న మాట.

ఈ వాగ్దానం కొన్ని వర్గాలకు, ముఖ్యంగా ధనికవర్గాలకు ఆకర్షణీయంగా వుండగలదన్న మాట నిజమే. కాని, స్వతంత్రపార్టీయే గాదు, మరెంతగా కరుడుకట్టిన మితవాద పక్షం అధికారానికి వచ్చినా, మారిన ఈ నాటి ప్రపంచ పరిస్థితులలో క్రిందటి శతాబ్దానికి చెందిన ఈ స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతాన్ని పూర్తిగా ఆచరణలో పెట్టడం అసాధ్యమే. ఈ నాడు స్వేచ్ఛాయుత ప్రజాస్వామిక దేశాలని చెప్పుకుంటున్న వాటిలోకూడా వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో పూర్తిగా కాక పోయినా, కొంతవరకైనా ప్రభుత్వపు జోక్యం, అజమాయిషీ లేకుండా పోవడంలేదు. స్వతంత్రపార్టీ చేయదలచిన పనివల్ల ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అరాజకం కావడం తప్ప మరేమీ జరగబోదు.

ధనికవర్గాలనే కాక, సామాన్య ప్రజలను సయితం ఆకర్షించడానికి స్వతంత్రపార్టీ ఉత్పత్తి పెంచడంద్వారా ధరలను అరికట్టగలమని, పన్నులను తగ్గించగలమని, భూమి శిస్తును రద్దుచేస్తామని మరేవేవో వాగ్దానాలు గుప్పిస్తున్నది. ఇందులో విశేషమేమీ లేదు. ఇంత గాలి పోగుచేసి అందమైన మాటలుగా అనువదించి మూట కట్టగలిగిన ఏ పార్టీ అయినా చేసే పనే ఇది.

విశుద్ధమైన, సమర్థమైన పరిపాలనను కూడా స్వతంత్రపార్టీ వాగ్దానం చేస్తున్నది. ఇదే అసలు సమస్య. కాంగ్రెసు సిద్ధాంతాలలో, విధానాలలో, ప్రణాళికలలో దోషం లేదు. వాటిని ఆచరణలో పెట్టగల సామర్థ్యం వద్దనే, నిజాయితీవద్దనే అసలు చిక్కువస్తున్నది. కాంగ్రెసులో కలికంవేసి చూచినా కానరాని విశుద్ధవర్తనులు, నిజాయితీ పరులు అందరు ఇతర రాజకీయ పక్షాలకు, ముఖ్యంగా స్వతంత్రపార్టీకి పలకపోయినట్లు భావించడం కష్టం. ఈనాడు దేశం మొత్తం మీదనే నైతికపు విలువలు నన్నగిలిపోయాయి. వాటిని గుత్తకు పుచ్చుకున్నట్లు ఏ ఒక్క పార్టీ ప్రకటించినా నమ్మడం కష్టం.

రాష్ట్ర చతుర్థ ప్రణాళిక

ఆంధ్రప్రదేశ్ చతుర్థ ప్రణాళిక పెట్టుబడిని 656 కోట్ల రూపాయలుగా ప్లానింగ్ కమిషన్ నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. ఇది మనం ఆశించినదానికంటె, రాష్ట్ర ప్రభుత్వం మొదట అంచనా వేసిన దానికంటె చాలా తక్కువ. అయినా, ఏదో ఒక విధంగా ప్రణాళిక పెట్టుబడి విషయమై అనిశ్చిత స్థితి తొలగడం, ఒక నిర్ణయం జరగడం మంచిదే.

ఈ పెట్టుబడిలో కేంద్ర ప్రభుత్వంనుంచి సహాయంగా రానున్నది 281 కోట్ల రూపాయలు. అంటేమిగతా 242 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం తనకు తానుగా సమకూర్చుకోవలసి వుంటుంది.

రాష్ట్రం ఆర్థిక పరిస్థితిని గురించి ముఖ్యమంత్రి నిరాశను వెలిబుచ్చారు. ఎందుకంటె అయిదేళ్ళలో ఇంత పెద్దమొత్తాన్ని సమకూర్చుకోవడానికి కావలసినన్ని వనరులు మనకు లేవు. పూర్వంవలె ఓవర్ డ్రాఫ్టులతో, ప్రజలనుంచి ఋణాలతో, చిన్న మొత్తాల పొదుపు ద్వారా ధనాన్ని సేకరించుకొనడం పోనుపోను కష్టసాధ్యం కాగలదు. ఇక పన్నులు పెంచడం, కొత్త పన్నులు వేయడం కూడా దాదాపు అసాధ్యంగా తయారవుతున్నది. ఇప్పటికే కేంద్ర, రాష్ట్రరంగాలలో పన్నుల భారం విపరీతమైపోయి, ఇటు సామాన్య ప్రజాజీవితం, అటు పారిశ్రామిక, వాణిజ్యరంగాలు కూడా దెబ్బతింటున్నాయి. ఈ పరిస్థితిలో అదనపు ధనం సేకరించడం ఏ ప్రభుత్వానికైనా సమస్యే.

ముఖ్యమంత్రి మహారాష్ట్ర ఉదాహరణను ప్రస్తావించారు. కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి లభించేది మూడు వందల కోట్ల రూపాయలు మాత్రమే. అయినప్పటికీ మొత్తం ఆంధ్ర ప్రణాళిక కంటె ఎక్కువ ధనాన్ని—సుమారు 550 కోట్ల రూపాయలను — తన వాటాగా ప్రణాళికలో పెట్టుబడిపెట్టడానికి మహారాష్ట్ర సిద్ధపడుతున్నది. దీన్ని బట్టి ఆ రాష్ట్రం ఆర్థిక స్తోమతను ఊహించుకోవచ్చు. పారిశ్రామికంగా మహారాష్ట్ర మన కంటె బాగా అభివృద్ధి చెందడంవల్లనే అది ఇంత ధనం సేకరించగల ధీమాతో వున్నది.

మనకు ఏటేటా పన్నుల ఆదాయం తనంతట తానుగా పెరగడానికిగాని, కొత్త పన్నులకు అవకాశ మివ్వడానికి గాని పారిశ్రామిక రంగం తగినంతగా అభివృద్ధి చెందలేదు. ఈ లోపాన్ని మనం అచిరకాలంలో తొలగించుకోగలిగితేనే అభివృద్ధి కార్యక్రమాలకు, పథకాలకు కావలసిన పెట్టుబడి లభిస్తుంది.

ప్రణాళికలో అగ్రస్థానం విద్యుచ్ఛక్తి పథకాలకేనని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ప్రణాళిక మొత్తం పెట్టుబడిలో కత్తింపు జరిగినంతమేర, విద్యుచ్ఛక్తికి ఏ మాత్రం సొమ్ము లభ్యం కాగలదో ఇంకా తేలలేదు. చతుర్థ ప్రణాళిక అంతంనాటికి మన విద్యుచ్ఛక్తి కొరత పూర్తిగా తొలగిపోవడమేకాక, కొంత మిగులు కూడా తేలేట్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. అయినప్పుడు దానికి తగినట్టుగా విద్యుత్పథకాలకు పెట్టుబడి పెట్టాలి. ఇందులో మినహాయింపులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తపడాలి.

చలికాలం

హేమంతం వచ్చింది. చలి విపరీతంగా హెచ్చింది. వేసవిలో భయంకరమైన గ్రీష్మతాపానికి గురియైన విజయవాడ పౌరులకు హేమంతం ఎప్పుడూ రెండు చేతులా ఆహ్వానింపదగినదిగానే కనిపిస్తుంది. విజయవాడ వారికే కాదు, ఉష్ణమండలానికి చెందిన దక్షిణాపథంలోని వారందరికి చలికాలం ఆప్యాయంగా ఆహ్వానించదగినదే.

చలిదేశాలలో నివసించేవారు శీతఋతువు జీవితపు దుర్దినాలతో పోలుస్తారు. వారి దేశాలలో మంచు కురిసి నేలంతా హిమావృతమై నిప్పచ్చరంగా వుంటుంది. మనకు ఆ బాధలేదు. అన్ని ఋతువులలోకి హేమంత, శిశిర ఋతువులే ఆహ్లాదకరమైనవి. అందుకే నేమో మన పెద్ద పండగలన్నీ ఎండలు, వానలు వెనుకబట్టిన తర్వాతనే వరసగా వస్తాయి.

నేనరివిలో ఎండలోకి రావడమే భయం. కాని, ఈ రోజులలో సూర్యుడు నిజంగానే లోకబాంధవుడుగా కనిపిస్తాడు. నాలుగుగోడల మధ్యనుంచి బయటికి వెడితే ఎండ ఆప్త మిత్రునివలె వెచ్చగా పలకరిస్తుంది.

ఒక్కటే చిక్కు. రాత్రులప్పుడు చలితో పాటు దోమలుకూడా కరుస్తాయి. ఎంతగా కప్పుకుని పడుకున్నా, విజయవాడవంటి మురికి పట్టణాలలో దోమలదాడి తప్పదు. ఈగలంత పెద్ద సైజులో ముట్టడించి నెత్తురు పీల్చేస్తాయి. ప్రసిద్ధ రచయిత ఇ. వి. లూకాస్ ఒకచోట వ్రాసినట్టు, వాటిని ముట్టడి ప్రారంభ దశలో చంపడానికి యత్నించడం వృథా ప్రయాస. మన రక్తం వాటికి మద్యం వంటిది. దాన్ని కడుపునిండా పీల్చిన తర్వాత కైపెక్కి కదలలేక పడుకుంటాయి. అప్పుడు వాటిని వరసగా మట్టుపెట్టాలి.

అయినా, ఎన్నాళ్ళుంటుంది చలికాలం? మహా అయితే నెలా పదిహేనురోజులో, రెండు నెలలో! ఆంగ్ల కవి షెల్లీ అన్నట్టు హేమంతం తర్వాత వసంతం రాకుండా పోతుందా? (If winter comes can spring be far behind?) ఫిబ్రవరి నుంచి మళ్ళీ ఎండలు క్రమంగా ముదరడం మొదలు పెడతాయి. ఈ సారి ఎన్నికల వేడి కూడా తోడైతే ఇంకెక్కడి చలి?

అయూబ్, భుట్టోలు — కపటనాటకమాడుతున్నారా?

పాకిస్తాన్‌లో ఒకప్రక్క రాజకీయవేత్తలు వాగ్యుద్ధానికి సిద్ధమౌతుండగా, సైనిక నాయకులు ఇండో-పాక్ రంగాన్ని ఒక కంట కనిపెట్టి చూస్తున్నారు. ఇటీవల భుట్టో యుద్ధోన్మాద ప్రలాపాలు, అయూబ్‌ఖాన్ పర్యటనలను చూస్తే ఇండియాతో ప్రత్యక్షపోరు పాకిస్తాన్ సిద్ధపడుతున్నట్టు కనిపిస్తున్నది. పాకిస్తాన్‌తో సంభాషణలకు ఇండియా కొత్తగానేని ప్రయత్నాలు ఫలించలేదు. తాష్కెంట్ ప్రకటన అమలు సమయం గడిచిందనడానికి పాకిస్తాన్ నిరాకరిస్తున్నది. ఈ సందర్భంలో పాకిస్తాన్ ఏ సమస్యనైనా లేవనెత్తడానికి, తుదకు కాశ్మీర్ సమస్యనైనా ప్రస్తావించడానికి ఇండియా ఉదారంగా అంగీకరించింది. అయినా పాకిస్తాన్ మాత్రం తన పాత పాటనే పలికిస్తున్నది సంభాషణలు "అర్థవంతం"గా వుండాలని అడిగినంత పనులను పల్లిస్తున్నది.

ఇండియాపై ప్రతిపక్షాలు కొనసాగించాలని ఇటీవల భుట్టో ఆలాపించిన యుద్ధోన్మాద ప్రలాపాలు ఎవ్వరు అంతకోలేదు. భుట్టో వెలిబుచ్చినవి అయన వ్యక్తిగతాభిప్రాయాలే అని వాటితో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని ఇండియాకు పాకిస్తాన్ ప్రభుత్వం స్పష్టంచేసింది. అంతేకాక ఇండియాలో తీవ్రవాదులకు పాకిస్తాన్ పై చేసిన అనేక ప్రకటనలను ఇండియా ప్రభుత్వం దృష్టికి అది తీసుకువస్తోంది కూడా. కనుక ఈ బోలిన అర్థరహితమైనవి, హిందూ మహాసభ నాయకుల అభిప్రాయాలు ఎప్పుడూ ఇండియా ప్రభుత్వాభిప్రాయాలు ప్రతిబింబించలేదు. కాగా భుట్టో ప్రసంగం పాకిస్తాన్ ప్రభుత్వ దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నది.

భుట్టో విష్కృమణపై ద్విచిధాభిప్రాయాలు

భుట్టో అయూబ్ ప్రభుత్వ పతనకు కాకుండా, అని ఆత్మసంతృప్తి చెందే ప్రయోజనంలేదు. పాకిస్తాన్‌లో అతని స్థానం పటిష్టమైనదిగా కనిపిస్తున్నది. 1962 లో కొన్ని వర్గాల ఒత్తిడి ఫలితంగా ప్రభుత్వం నుంచి వైదొలగిన తర్వాత కూడా శ్రీ కృష్ణ మీనన్ నెహ్రూ అభిప్రాయానే ప్రతిబింబించినట్టు, పాక్ మంత్రివర్గంలో లేకపోయినప్పటికీ ఇప్పటికీ భుట్టో అయూబ్ భావాలనే వ్యక్తం చేస్తున్నారని ఒక అభిప్రాయం. రెండవ అభిప్రాయమేమంటే, కేవలం అమెరికా ఒత్తిడివల్ల తన ప్రెసిడెంట్‌తో కలిసి అభిప్రాయభేదాలు వచ్చినందువల్లనే భుట్టో పాక్ మంత్రివర్గంనుంచి వైదొలగారని.

ఈ రెండు అభిప్రాయాలను బలపరచడానికి సాక్ష్యాధారాలున్నాయి. అనారోగ్యకారణాలవల్ల ప్రభుత్వం నుంచి వైదొలగినప్పటికీ వెనువెంటనే భుట్టో పాకిస్తాన్‌లోగాని, వెలుపలగాని ఏ ఆటలో రియంలో నుంచి చేరలేదు. అందుకు మారుగా భుట్టో పొదీ ఆరేబియా, జోర్డాన్, టర్కీ, అల్‌బేనియా, బ్రిటన్‌లలో పర్యటించాడు. అయన వెళ్ళిన చోటల్లా పాకిస్తాన్ రాయబార కార్యాలయాలవారు అయనకు ఆతిథ్య స్వాగతమిచ్చారు. ఒక మాజీ విదేశాంగ మంత్రికి లభించవలసిన సౌష్ఠవగౌరవం కంటె అధికమైనట్టిదే అయనకు లభించింది. అయనను ప్రెసిడెంట్ ప్రత్యేక దూతగా ఆహ్వానించారు.

అయితే, మంత్రివర్గంనుంచి నిష్క్రమించిన తర్వాత భుట్టో ప్రెసిడెంటు అయూబ్‌తో సహకరించనిమాట నిజం. స్వస్థలమైన లర్కానాలో విశ్రాంతితీసుకోవలసిందిగా భుట్టోకు ప్రెసిడెంట్ అయూబ్ మొదట సలహా నిచ్చారట. అందుకు మాడగా భుట్టో లాహోర్‌కు, కరాచీకి వెళ్ళారు. అప్పటినుంచి అతడు చేసిన ప్రకటనలన్నీ ప్రభుత్వానికి అనుకూలంగా లేవు. ఈ ప్రకటనలన్నింటివి బట్టి అతడు అధ్యక్ష పదవికి పోటీదారు కావచ్చునని నిపిస్తున్నది.

అమెరికా ఒత్తిడివల్ల తప్పనిసరిగా భుట్టోను మంత్రివర్గంనుంచి తొలగించినప్పటికీ ప్రెసిడెంట్ అయూబ్ అతడిని బుజ్జగించడానికి విదేశ యాత్రకు పంపి, అక్కడ అతనికి మనస్వాగత మిన్వవలసిందిగా పాక్ రాయబార కార్యాలయాలవారికి చెప్పి వుండవచ్చు. అయితే, ఇండియాను పంపాలని చివరివరకు విదేశాంగ మంత్రిగా భుట్టో అవలంబించిన విధానానికి భిన్నమైన దాన్ని అయూబ్ అనుసరించడంలేదు. అనేక అంతర్జాతీయ బాధ్యతల వల్ల, పరిణామాలవల్ల అయూబ్ బాహాటంగా అయటికి వెలిబుచ్చడానికి భయపడుతున్న భావాలను భుట్టో ప్రచారం చేస్తున్నాడని భావించవచ్చు.

పాకిస్తాన్‌పై అమెరికా, రష్యాల వత్తిడి

భారత పాలకులు కాశ్మీర్ సమస్యను పాకిస్తాన్ తీసుకు వెళ్ళలేదని మరం పట్టి పడరాదు. అమెరికా, రష్యాలు ఒత్తిడి లేకపోతే పాకిస్తాన్ ఈ పని ఎప్పటో చేసివుండేది. పాశ్చాత్య దేశాలలోని కొందరు దుష్ప్రచారకులు కాశ్మీర్ సమస్యను భారతావు మీదికి తీసుకువెళ్ళకపోవడం గురించి పాకిస్తాన్‌ను ప్రోత్సహించినప్పటికీ, అమెరికా, రష్యాలు మాత్రం ఇందుకు అంగీకరించలేదు. తాష్కెంట్ ఒప్పందం వరంగా లభించిన అవకాశాల ద్వారా కాశ్మీర్ సమస్య శాంతియుత పరిష్కారానికి ముందుగా పాకిస్తాన్ యత్నించాలని ఈ రెండు దేశాలు దానికి సలహాచ్చాయి.

ప్రస్తుతానికైనా ఈ రెండు దేశాల వత్తిడిని పాకిస్తాన్ నివారించ తప్పలేదు. అయినా, ఇండియాతో ప్రకటనోద్యమాన్ని పరిమితంచేసి సూచనలను మాత్రం అది ప్రదర్శించలేదు. కీంట సంకల్పరహిత సంపర్కణ పూర్వపు పరిస్థితుల పునరుద్ధరణకు ఇండియా ప్రయత్నం చేసిన సూచనలను పాకిస్తాన్ పాటించలేదు సియాల్‌కోట్ రంగంలో, ఇండియా సరిహద్దుకు సమీపంలో తరిగి సైనిక విన్యాసాలు జరుపడానికి పాకిస్తాన్ అలోచిస్తున్నది.

ఇక, సమితిలో అయినదానికి, కాని దానికి ఇండియాను ప్రతిపక్షపరచడమే పాకిస్తాన్ పనిగా పెట్టుకున్నది. భద్రతామండలి సభ్యత్వానికి పోటీగా తన అభ్యర్థిత్వాన్ని పాకిస్తాన్ ప్రకటించింది. చివరకు నిరీయాకు అనుకూలంగా అది తన పక్షాన్ని ఉపసంహరించుకున్నది. పాపం, పాకిస్తాన్‌కు ఆశభంగమే జరిగింది. భద్రతామండలికి మొదటి బ్యాలెట్‌లోనే ఎన్నికైన మనకు ఇండియాకు దక్కింది. నిరియా సహృదయం ఎంతగానో పాకిస్తాన్‌కు లభిస్తుందన్నదే పేచీ దూరవలసిన విషయం. వచ్చే సంవత్సరం జపాన్ సభ్యత్వం ఖాళీ అయినప్పుడు జరిగే పోటీలో పాకిస్తాన్‌తో నిరియా పోటీకి రావచ్చునని వదంతులు వినవస్తున్నాయి.

పోతే, పనికి ఉద్యోగాలలో ఎక్కువ ఇండియాకే వచ్చినవని ఇటీవలనే పాకిస్తాన్ ఆరోపించింది. ప్రస్తుత అణ్వస్త్ర రాజ్యాల నుంచి ఇతర దేశాలకు అణ్వస్త్రాల్లాప్తి జరగకుండా చేయాలని ఇండియా చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా అది ఇటీవల సమితిలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించింది.

పాపం, పాశ్చాత్య రాజ్యాల మెహర్బానీ సంపాదించుదామన్న ఉద్దేశంతో అయూబ్ ఇటీవలతల పెట్టిన అడేశాల పర్యవసాన విఫలమైనవి. ముఖ్యంగా పాకిస్తాన్‌లో ఆయనకు తీవ్ర ఆభంగమే కలిగింది. తాష్కెంట్ మహోత్సవం ప్రాతిపదికగానే "పొడుగు మహారాజ్యాలతో పాకిస్తాన్ తన వివాదాలను పరిష్కరించుకోవాలని పాకిస్తాన్ - అయూబ్ సంయుక్త ప్రకటనలో పేర్కొనబడింది.

క్రిందటి సంవత్సరం ఇండో-పాక్ సంప్రదాయ సందర్భంలో భద్రతామండలిలోను, వెలుపల, పాకిస్తాన్‌ను గట్టిగా సమర్థించిన జోర్డాన్‌లో మొన్న అయూబ్‌కు అంత ఘనస్వాగతం లభించలేదు.

అయూబ్ గౌరవార్థం తానుచేసిన విందులో అయన కాశ్మీర్, ఇజ్రాయెల్ సమస్యలను గురించి ప్రస్తావించనప్పటికీ, జోర్డాన్ రాజు హుస్సేన్ మాత్రం బాటి సయం పేర్కొనకపోవడం గమనార్హం. ఉభయుల సంయుక్త ప్రకటనలోను కాశ్మీర్ సమస్య ప్రస్తావన లేకపోలేదు. కాని, సమితి తీర్మానాలకు అనుగుణంగా అది పరిష్కరించబడవలెనని మాత్రమే పేర్కొనబడింది. ఇది మొదటి నుంచి జోర్డాన్ అనుసరిస్తున్న వైఖరే గాని దీనిలో కొత్త ఏమీలేదు.

ఈ విందులో కాశ్మీర్ సమస్యపై జోర్డాన్ మౌన ముద్రపై మనం త్వరపడి ఎట్టి నిర్ణయానికి రారాదు. చైనాలో పాకిస్తాన్ చెలిమి కొన్ని పాశ్చాత్య అనుకూల అరబ్ రాజ్యాలకు అందోళన కలిగిస్తున్నట్టు అర్థం చేసుకోవాలి. పాకిస్తాన్ ప్రయోజనాలకు చైనాను వినియోగించు కొనగల మన్న భుట్టో అభిప్రాయాన్ని ఈ రాజ్యాలవారు ఎన్నడు అమోదించలేదు. కాగా, ఇప్పుడు కాశ్మీర్ లోను, ఆ ప్రాంతంలోను చైనా ఉద్దేశాలను ఈ రాజ్యాల వారు అనుమానించడానికి హేతు కారణాలున్నాయి.

పీకింగ్ కొత్త పితలాటకం

కాశ్మీర్ సమస్యను పీకింగ్ ఇప్పుడు వియత్నామ్ సమస్యతో పోల్చుతున్నది. కాశ్మీరీలకు "జాతీయ స్వయం నిర్ణయాధికార మివ్వాలని పీకింగ్ చేస్తున్న వాదాన్ని ఈ దృష్టితో అర్థం చేసుకోవాలి. "ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం"అని చెప్పుకునే దాన్ని పీకింగ్ ప్రభుత్వం గుర్తిస్తున్నది. ముజఫరాబాద్‌లోని "ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం" అనికారులతో చర్చలకు తన అధికారులను అది పంపుతున్నది. పోతే, అక్సాయ్-చిన్ ప్రాంతంలో అది తన బలాన్ని పెంపొందించుకుంటున్నది కూడా.

పాకిస్తాన్ వ్యవస్థాగతంగా విహరిస్తున్నది. ఇండియాపై పదేపదే దాడి చేసి, బతికిబట్ట కట్టగలవని అనిభావిస్తూ వుంటే, అది పొరపాటుపడుతున్నదనే చెప్పాలి ఎందువలనంటే, పాకిస్తాన్‌కు తాను అయన సహాయం చేయబోనని దానికి అమెరికా స్పష్టంగా తెలిపింది. ఈ ప్రాంతంలో తాము కొంతనే కోల్పోతున్నట్టు అమెరికా, రష్యాలు పీకింగ్ అభిప్రాయానికి వచ్చాయి.

కాలం తనకు అనుకూలంగావున్నదని పాకిస్తాన్ భావిస్తూవుంటే, అది భ్రమపడుతున్నదనే చెప్పాలి. సైనికా తర్వాత వచ్చే ప్రభుత్వం ద్వారానైనా చివరికి జనసంఘం ప్రభుత్వమైనా సరే—కాశ్మీర్ విషయంలో తా నెక్కువగా గుంజుకొనగలనని అయూబ్ ఈ రచయితతో అనడం గు రించి పంచవర్షాల క్రితం ఒకసారి రాసివ్వడిలో అన్నాను. ఇండియాలో వున్న ఆర్థిక చిక్కులు, అంతరంగిక భేదాలవల్ల ఆ పరిస్థితి ఇప్పుడు వచ్చిందని పాకిస్తాన్ భావిస్తున్నట్టు కనిపిస్తున్నది.

ఇండియాకు అనేక చిక్కులుండవచ్చు. కాని, పాకిస్తాన్‌ను ఎదుర్కొనడానికి సంబంధించినంత వరకు ఈ చిక్కులు ఎన్నడు అడ్డురావు. ఇండియాతో ప్రతిపక్షపరచే పాకిస్తాన్ కొనాలనుకుంటే, అందుకు ఇండియా సయితం సిద్ధమే.

శ్రీ
ఇంద్రజిత్

భారతీయ నౌకాదళం పుట్టుపూర్వోత్తరాలు

భారతదేశం బహు పురాతన కాలంనుంచి నౌకావాణిజ్యం కొనసాగిస్తున్నది. నౌకా నిర్మాణం కూడా పూర్వం ఎన్నదగినంతగా దేశంలో కొనసాగుతోంది. క్రీస్తుశకారంభం నుంచి క్రీ. శ. 14వ శతాబ్దివరకు భారతదేశానికి సముద్రంపై సంపూర్ణ ఆధిపత్యం వుండేవుండింది. అందుమూలంగా విదేశాలతో వాణిజ్యం పెంపొందించనేనుకోడానికి, భారతీయ సంస్కృతిని వ్యాపింపజేయడానికి సమర్థవంతమైన సాధనమైంది. ఇండియా సంపన్నమైనదిగా వుండటంవల్లనే ఇతర దేశాలవారు ఇక్కడికి వచ్చి స్థావరాలు ఏర్పరచుకొని, ఇక్కడ నుండి ఇతర దేశాలతో వ్యాపారం సాగించారు

వియత్నాం రహదారులపై అమెరికా విమానాలదాడి

లావోస్ సరిహద్దు సమీపంలోని హానోయ్ రోడ్లను ధ్వంసంచేసినట్టు సైగాన్‌లో ప్రకటన

సైగాన్, డిసెంబర్ 13—

లావోస్ సరిహద్దు సమీపంలోని ఉత్తరవియత్నాం రోడ్డులో కొంత భాగాన్ని అమెరికన్ బి-52 విమానాలు నిన్న ధ్వంసం చేసి తిరిగి స్థావరాలకు సురక్షితంగా చేరుకొన్నవి.

లావోస్ గుండా దక్షిణవియత్నాంలోకి కమ్యే మార్గం వెంబడి మైలు పొడవున అమెరికన్ విమానాలు బాంబులు వేశాయి.

సైగాన్‌కు 21 మైళ్ళ దూరంలో తూర్పుగా వియత్కాంగ్ గెరిల్లాల ఆయుధాల ఫ్యాక్టరీని అమెరికన్ సైనికులు కనుగొన్నారు.

ఇది ఇలా వుండగా సైగాన్‌కు తూర్పుదిశగా 870 మైళ్ళ దూరంలో ఖ్యాంగ్‌నమ్ రాష్ట్రంలోని నాల్గు రోజుల అమెరికా సైనికుల కార్యకలాపాలు ముగిసినవి.

33 మంది గెరిల్లాల మృతి

ఈ పోరాటంలో అమెరికన్ హెలికాప్టర్లు స్వల్ప నష్టాలు వంటకుండినవనవి. 33 మంది గెరిల్లాలు మరణించారని, అదే సంఖ్యలో గెరిల్లాలు పట్టుబడినారని అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు.

టాన్స్ రాష్ట్రంలో మొన్న జరిగిన మరొక పోరాటంలో హెలికాప్టర్లు వియత్కాంగ్ దళాలపై దాడి చేయగా కొమ్మిది మంది గెరిల్లాలు మరణించినట్టు ఆ ప్రతినిధి చెప్పారు.

ఉత్తర వియత్నాంపై మొన్న అమెరికా సైనిక, నౌకాదళాలు చెందిన యుద్ధ విమానాలు జరిపినదాడిలో పరకుల నౌకలు, రెండు వంతెనలు ధ్వంసమైనవి.

వియత్నాం యుద్ధంలో 826 అమెరికన్ విమానాల కూల్చివేత

ఉత్తర, దక్షిణవియత్నాంలో ఇప్పటికి మొత్తం 826 అమెరికన్ విమానాలు హెలికాప్టర్లు కూల్చివేయబడినట్టు అమెరికా సైనిక ప్రధాన కార్యాలయం నిన్న ఇక్కడ ప్రకటించింది.

1964 ఆగస్టు అయిదవ తేదీన ఉత్తర వియత్నాంపై విమాన దాడులు ప్రారంభించిన నప్పటినుండి అమెరికా మొత్తం 442 విమానాలను, నాలుగు హెలికాప్టర్లను కోల్పోయింది.

దక్షిణ వియత్నాంలో గెరిల్లాలు 141 విమానాలను, 239 హెలికాప్టర్లను కూల్చివేశారు.

ఈ సంఖ్యలో యుద్ధాల లేవంట్ల కూలిపోయిన విమానాలు చేరలేదు.

సైగాన్‌కు థాయ్‌లెండ్ నుంచి అదనపు సేనలు

దక్షిణ విదుత్నాంకు థాయ్‌లెండ్ నిన్న అదనపు సేనలను పంపినది. 186 మంది ఉద్యోగులు, సైనికులు గల థాయ్‌లెండ్ నౌక నిన్న సైగాన్ రేవు చేరుకున్నది.

అరబ్ రిపబ్లిక్ వైస్-ప్రెసిడెంట్ తిరిగి కయ్రో రాక

కయ్రో, డిసెంబర్ 13 — అరబ్ రిపబ్లిక్ వైస్-ప్రెసిడెంట్ వీర్ధుమార్షల్ అబ్దుల్ హకీమ్ ఆమీర్ పాకిస్తాన్‌లో వారం రోజుల పర్యటన పూర్తిచేసుకొని నిన్న ఇక్కడకు తిరిగి వచ్చారు

అక్కడ వుండగా ఆయన పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్, తరికర పాకిస్తాన్ ఉద్యోగులతో చర్చలు జరిపారు.

నిన్న ఏడాది ప్రెసిడెంట్ నాసర్ పాకిస్తాన్ పర్యటనకు మార్గాన్ని సుగమం చేయడానికి ఈ పర్యటన జరిగినదని కరాచీలోని అధికారవర్గాలవారు చెప్పారు. కాని కరాచీలో ఆమీర్ మధ్యప్రాచ్య వ్యవహారాలు, ఆర్థిక-ఇజ్రాయిల్ సంక్షోభాలను గురించి చర్చించి వుండవచ్చునని అనుకొంటున్నారు.

ఇండియాతో అరబ్ రిపబ్లిక్ వ్యవహార సంబంధాలను గురించి బహిరంగంగా పేర్కొనినప్పటికి, కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ పట్ల మరి త సానుభూతితో వ్యవహరించవలసిందిగా పాకిస్తాన్ కోటపట్టు తెలియజేస్తున్నది.

పెరుగుతున్న చైనా రాకెట్ బలం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13—చైనా 1967 వ సంవత్సరంలో క్షుద్రరకం రాకెట్లను స్వల్ప సంఖ్యలో సమకూర్చుకొనే అవకాశమున్నదని న్యూయార్క్‌టైమ్సు పత్రిక చెప్పింది.

అటుపిమ్మట త్వరలోనే సీకింగ్ బాలిస్టిక్ మిసైల్స్‌నుకూడా అభివృద్ధిపరచుకొనవచ్చునని ఆ పత్రిక సైనిక ప్రతినిధి శ్రీ హెచ్. డబ్ల్యు. బాల్డిన్ చూచించాడు.

చైనాకు రాకెట్ సామర్థ్యం తోడనే ఒకటి కలదని, దాన్ని పదవదవ తర్గాన్ని ఒకే స్టేకింగ్ బాలిస్టిక్ మిసైల్‌ను ఉపయోగించి దించవచ్చునని ఆయన పేర్కొన్నారు.

1970 లోగానే చైనా అణ్వస్త్రాలను ప్రయోగించడానికి ఉపయోగపడగల ఇంకా తరపు రాకెట్లనుకూడా రూపొందించుకొనవచ్చునని ఆయన తెలియజేశారు.

పార్టీ రహిత ప్రజాస్వామ్య సదస్సు

ఆమోదించిన ప్రధాన సిఫారసులు

న్యూఢిల్లీ, డిసెంబరు 13— కంపెనీల రాజకీయ నిధులకు విరాళాలు ఇవ్వడాన్ని నిషేధించడం, పది సంవత్సరాల తర్వాత మంత్రుల రాజీనామా, ఎన్నికలలో పోటీకి వేసే అభ్యర్థులందరికీ ప్రభుత్వఖర్చుపై రవాణా ఇతర వసుపాయాలు కల్పన, సింగిల్ ట్రాన్స్ ఫరబుల్ లేక బ్లాక్ ప్రాతిపదికన ఓటింగుకు ఎన్నికల నిబంధనల మార్పుదలంటి ప్రధానమైన మార్పులను కోరతూ పార్టీ రహిత ప్రజాస్వామ్య సదస్సు తన రెండు రోజుల సమావేశంలో కోరింది. ఈ సదస్సుకు దాదాపు మూడువందల మంది ప్రతినిధులు హాజరయినారు. పిరోమాముఖులు శ్రీ ఎం. వి. నెహ్రూవార్, డాక్టరు సి. డి. దేశ్‌ముఖ్, శ్రీ బి. వి. కేశ్వా, డాక్టరు కె. జి. సైరైన్, ప్రస్తుత క్లిష్ట పరిస్థితులనుంచి దేశాన్ని అధిగమించ చేయడానికి పార్టీ రహిత జాతీయ ప్రభుత్వం ఏర్పడాలనే శ్రీ జయప్రకాశ్‌నారాయణ సూచన సదస్సు బలపరచింది.

బర్మార్ జిల్లాలో క్షామం

బర్మార్, డిసెంబరు 13—రాజస్థాన్‌లోని బర్మార్ జిల్లాలో క్షామం ఏర్పడడం ఇది వరుసగా అయిదవ సంవత్సరం. ఈ జిల్లాలోని 851 గ్రామాలలో 688 గ్రామాలు 557 వేల ప్రజలు క్షామంవల్ల కష్టనష్టాలకు లోనవుతున్నారు. క్షామబాధితులకై సహాయకార్యక్రమాలు తీసుకొనబడుతున్నవి. 19 వేల మందికి పనులు కల్పించబడినవి.

మెక్సికోలో బయల్పడిన ప్రాచీన దేవాలయం

మెక్సికో (మెక్సికో) డిసెంబర్ 13. కాంటాక్రుజ్ కతిలాలో ఒక పెద్ద భవనం బయల్పడింది. ఇది కొలంబియన్ ఇండియన్ పూర్వపు దేవాలయమని భావిస్తున్నారు.

ఈ భవనం విస్తీర్ణం దాదాపు 40 వేల చదరపు మైళ్లు కాదు. అది పూర్తిగా పాడై పోయింది. దాన్ని పునర్నిర్మించవచ్చునని అనుకొంటున్నారు.

ఈ దేవాలయ చిత్రాలను తాను రూపొందించగలిగినట్లు, ఫిబ్రవరిలో గాని, మార్చిలోగాని ఈ విషయమై వివరిక నను ప్రచురించనున్నట్లు జాతీయ పురాతత్వ సంస్థ వస్తువుల్ని జాగ్రత్త జరుపుతోన్నగార్సియా పేయన్ తెలియజేశారు.

రొడీషియాపై చట్టబద్ధమైన ఆంక్షలు

పెట్రోల్ ఎగుమతులనుకూడా నిషేధించాలని కోరడానికి ఆఫ్రికన్ రాజ్యాల నిర్ణయం

న్యూయార్క్, డిసెంబర్ 13—

దక్షిణరొడీషియాపై విధించిన కొన్ని ఆంక్షలలో దానికి పెట్రోల్, పెట్రోల్ ఉత్పత్తుల ఎగుమతులపైన, దక్షిణ రొడీషియా నుంచి బొగ్గుసిగుమతులపైన నిషేధాన్ని కూడా చేర్చాలని కోరడానికి భద్రతా సంఘంలోని ఆఫ్రిన్ రాజ్యాలవారు నిన్న రాత్రి నిర్ణయించారు.

భద్రతా సంఘంలో బ్రిటన్ ప్రతిపాదించిన తీర్మానానికి ఈ మేరకు సవరణలు ప్రతిపాదించాలని ఆ దేశాలు నిర్ణయించినవి.

వ్యవస్థాపకంగా అంతకు పదిరోజులన్న భద్రతా సంఘం న్యాయశాస్త్ర బోర్డులో, దక్షిణాఫ్రికాలు కట్టుబడి వుండవందుకు బోర్డులో, దక్షిణాఫ్రికాలను గట్టిపరుస్తూ కూడా ఆ తీర్మానానికి సవరణ ప్రతిపాదించాలని కూడా ఆ దేశాలు నిర్ణయించాయి.

రొడీషియాలో తిరుగుబాటును అంతం చేయడంలో బ్రిటిష్ ప్రభుత్వం సవలమైనందుకు నిరసన తెలపాలని కూడా ఈ రాజ్యాలు నిర్ణయించాయి.

రొడీషియాలో మెజారిటీ పాలన ఏర్పడే వరకు స్వాతంత్ర్యం ఇవ్వబోమని బ్రిటన్ స్పష్టంగా హామీ ఇవ్వాలని కూడా వారు కోరారు.

దక్షిణ రొడీషియాకు పెట్రోల్ ఎగుమతి కాకుండా నిరోధించడానికి బ్రిటన్ అన్ని చర్యలూ తీసుకోవాలనికూడా ఆఫ్రిన్ దేశాలు సూచించాయి. రొడీషియాకు పెట్రోల్ తీసుకొనివెళ్ళిన నౌకలను, మోటారు శకటాలను గాని తిమబూరాగం మీదుగా వెళ్ళడానికి అనుమతి నివ్వరాదని కూడా ఆఫ్రికన్ రాజ్యాలు విజ్ఞప్తి చేశాయి.

రొడీషియాకు పెట్రోల్ నిషేధంపై ఆఫ్రికన్ రాజ్యాలు ప్రతిపాదించిన సవరణ బీదరేవుకు మాత్రమే గాక దక్షిణాఫ్రికాకు కూడా వర్తింపజేయాలని పేర్కొన్నారు.

రొడీషియా నుంచి కొన్న వస్తువుల దిగుమతులపై కూడా నిషేధాజ్ఞలు విధించాలని ఆఫ్రికన్ రాజ్యాలు కోరాయి.

బ్రిటిష్ తీర్మానానికి అమెరికా సమర్థన

ఇది ఇలా వుండగా భద్రతా సంఘంలో జరిపిన చర్చలో బ్రిటిష్ తీర్మానాన్ని అమెరికా బలపరచింది.

దక్షిణ రొడీషియాపై అంక్షలు విధించాలన్న తీర్మానాన్ని జపాన్‌కూడా బలపరచింది.

దక్షిణ రొడీషియాపై అన్ని రకాల ఆంక్షలు విధించాలన్న వాదనతో తాను ఏకీభవించ జాలనని, ఆఫ్రిన్ రాజ్యాలు తమ సవరణలకు పట్టుబట్టిన పక్షంలో సవరణలు ఓటిపోవడానికి అవకాశమైన ఏడు ఓట్లు తనకు కలవని బ్రిటన్ చెప్పినట్టు తెలుస్తున్నది.

తీర్మానంగాని, సవరణగాని నెగ్గకపోతే భద్రతా సంఘంలో అసంతృప్తిగా తొమ్మిది ఓట్లు రాకపోవచ్చు.

బీహార్ కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం

ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీలోని రెండు వర్గాల జాబితాల పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబరు 13—బీహార్ అభ్యర్థుల జాబితాను తుదిరూపమిచ్చే కృషిలో సెంట్రల్ ఎలెక్షన్ కమిటి చేపట్టనున్నట్టు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ ప్రదేశ్ కాంగ్రెసు కమిటికి తెలియజేశారు.

అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థుల జాబితాను ఖరారుచేయడంలో రాష్ట్రంనుంచి అందిన రెండు వేర్వేరు జాబితాలను ప్రాతిపదికగా తీసుకొనవచ్చునని ఆయన స్పష్టీకరించారు.

ప్రదేశ్ ఎలెక్షన్ కమిటికొని ముఖ్యమంత్రివర్గం. ఏడుగురు సభ్యులతో కూడిన ప్రత్యర్థివర్గం విడివిడిగా జాబితాలను సమర్పించాయి.

సెంట్రల్ ఎలెక్షన్ కమిటి బహుశా డిసెంబరు 20 వ తేదీన బీహార్ జాబితాను పరిశీలించవచ్చు. తేదీ విషయమై త్వరలోనే అధికార ప్రకటన వెలువడుతుంది.

సెంట్రల్ ఎలెక్షన్ కమిటీ కార్యక్రమం వివరాలు

డిసెంబరు 16 వ తేదీ సాయంత్రం కేంద్ర పథకం అస్సాం జాబితా పరిశీలన ప్రారంభమవుతుంది. డిసెంబర్ 17 వ తేదీన ఒడిస్సా జాబితా పరిశీలన కొనసాగుతుంది.

మైసూరు, కేరళ, మద్రాసు జాబితాలు డిసెంబరు 22 వ తేదీ నుంచి పరిశీలనకు వస్తాయి.

డిసెంబర్ 25 వ తేదీన సెంట్రల్ కమిటీ హరియానా, పంజాబ్ జాబితాలను చేపడుతుంది.

ఉత్తరప్రదేశ్, బీహార్ జాబితాల పరిశీలన తేదీలు డిసెంబరు 18 వ తేదీన ప్రకటించబడుతాయి.

హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తాను జనవరి ఏడవ తేదీలోగా జాబితాను సిద్ధంచేయగలనని కాంగ్రెసు కార్యదర్శికి తెలియజేసింది.

ఇంతవరకు పశ్చిమ బెంగాల్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ జాబితాలు ఇవ్వవలసి వుంటుంది.

రీటాఫారియా స్వదేశం ప్రయాణం రద్దు

బాబ్‌హోప్‌తో కలసి లాస్ ఏంజిల్స్ పయనం

లండన్, డిసెంబర్ 13— ప్రపంచ సుందరిగా ఎన్నికైన భారతీయ విద్యార్థిని రీటాఫారియా తన ఇండియా పర్యటనను రద్దుచేసుకొన్నది.

ఇండియా వెళ్ళాలని ముందుగా నిర్ణయించుకొన్నది కాని విమానం బయలుదేరడానికి ఒక గంటముందుగా తన ఇండియా ప్రయాణాన్ని రద్దు చేసుకున్నది.

హాలీవుడు బాబ్‌హోప్‌తో కలసి క్రిస్మస్ పర్యటన చేయడానికి ఆమె నేడు లాస్ ఏంజిల్స్ వెళుతున్నారు.

23 సంవత్సరాలుగల మిస్ రీటాఫారియా స్వదేశానికి వెళ్ళి తన కుటుంబ సభ్యులను కలుసుకొనాలని ముందుగా నిర్ణయించుకొన్నది. కాని ఆకస్మికంగా తన ప్రయాణాన్ని రద్దు చేసుకొన్నది.

ఆమె జనవరిలో ఇండియా సందర్శించగలదని అనుకొంటున్నారు.

బీహార్‌లోని ఒక గ్రామంలో దుర్భిక్ష పరిస్థితుల నివారణకు ప్రభుత్వం తీసుకున్న చర్యలలో భాగంగా గ్రామస్తులకు తక్కువ ధరకు ఆహారధాన్యాలు పంచుతున్న దృశ్యం

"అన్యరాజ్య సాయుధ జోక్యానికి స్వస్తిచెప్పాలి"

జనరల్ అసెంబ్లీ ప్రధాన రాజకీయ సంఘంలో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదం

న్యూయార్క్, డిసెంబరు 13—

ఉత్తర దేశాలలో సాయుధజోక్యానికి, విద్రోహ చర్యలను ప్రోత్సహించడానికి స్వస్తి చెప్పాలని కోరుతూ సమితి ప్రధాన రాజకీయ సంఘం నిన్న ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా 99 దేశాలు ఓటు చేయగా వ్యతిరేకంగా ఎవరూ ఓటు చేయలేదు. రెండు దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఓటింగ్‌లో పాల్గొనని దేశాలలో బ్రిటన్ ఒకటి.

వియత్నాంలో అమెరికా జోక్యానికి స్వస్తి చెప్పవలసిన దృష్టితో సోవియెట్ యూనియన్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించింది. అయితే ఇతర దేశాలలో విద్రోహ చర్యలను ప్రోత్సహించరాదన్న తీర్మానాని కూడా ఇందులో చేర్చారని 42 దేశాల సవరణ ప్రతిపాదించాయి.

ప్రధాన రాజకీయ సంఘం ఆమోదించిన ఈ తీర్మానంలో అన్యరాజ్య ప్రమేయ రాహిత్యంపై సమితి ప్రణాళిక పొందవలసి అన్ని దేశాలు అమలు జరపాలని నిర్దేశించింది.

రష్యన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ విస్తృత సమావేశం

చైనా సమస్యపై బ్రెజ్నెవ్ వివరణ

మాస్కో, డిసెంబర్ 13 — సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం నిన్న క్రెమిన్‌లో సమావేశమైనది. ఈ సమావేశంలో ప్రసంగ పరిధిని, చైనాపై ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ నివేదిక సమర్పించారు.

నిన్న ఇక్కడ ప్రారంభమైన కేంద్ర సంఘం విస్తృత సమావేశంలో బ్రెజ్నెవ్ నివేదించగ విధానాన్ని గురించి, కమ్యూనిస్టు ఉద్యమంలో సమైక్యానికి సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ చేస్తున్న కృషిని గురించి వివరించారు.

కలకత్తాలో ప్రయాణ సౌకర్యాలు పూర్తిగా స్తంభన

ట్రామ్‌వే కార్మికులకు మద్దతుగా ఆర్.టి.సి. పనివారి సమ్మె

కలకత్తా, డిసెంబర్ 13— ట్రామ్‌వే పనివారు నిన్న తిరవధిక సమ్మెను ప్రారంభించడంలో నగరంలో ప్రయాణ సౌకర్యాలకు అంతరాయం కలిగింది. అయితే కలకత్తా సిటీ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు చెందిన పనివారుకూడా నేటి ఉదయంనుంచి తిరవధిక సహకారరాహిత్యాన్ని ప్రారంభించడంతో నగరంలోని రవాణా సౌకర్యాలు పూర్తిగా స్తంభించిపోయాయి.

కార్పొరేషన్‌కు చెందిన ఏడు వందల బస్సులలో 50 బస్సులు మాత్రమే నేటి వేకువజామున నగరంలో తిరుగుతున్నట్టు కార్పొరేషన్‌కు చెందిన అధికారి ఒకరు తెలియజేశారు.

ఈ సమ్మె దృష్ట్యా, నగరంలో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ఎన్నికై చేయబడిన కొన్ని రూట్లలో పెక్కు ప్రైవేటు బస్సులను నడపడానికి ఏర్పాట్లు చేసింది.

సుమారు 14 వేల మంది స్టేట్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు చెందిన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. ట్రామ్‌వే కార్మికుల సమ్మెకు సానుభూతిగా ఈ సమ్మెను ప్రారంభించడం జరిగింది.

నగరంలో నడుస్తున్న బస్సులను అడ్డగించడం మొన్నగు అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నివారించడానికి నగరంలోని వివిధ ప్రాంతాలలో పెద్దసంఖ్యలో పోలీసులను కావలాగా వినియోగించారు.

స్వేచ్ఛా వాణిజ్య మండలంగా త్రి.కో.మ.లి

కొలంబో, డిసెంబర్ 13—సిలోన్ ప్రభుత్వ కోస్తాలో గల ట్రింకోమలి పట్టణంలో ఉత్తమమైనదని ట్రింకోమలి స్థానిక స్వేచ్ఛ వాణిజ్య మండలంగా చేయబడుతుంది.

సిలోన్ ప్రభుత్వం రేపు వ్యవహారాల మంత్రి శ్రీ మార్టినా విక్రమసింఘ ట్రింకోమలి స్వేచ్ఛావాణిజ్య మండలంగా అభివృద్ధి చేస్తామన్నారు.

అస్సాం రాష్ట్రంలో ప్రతిపక్షాల సమావేశాలు

గౌహతి, డిసెంబర్ 13— అస్సాం రాష్ట్రంలో ఎన్నికల పద్ధతులు చేపట్టవలసిన ఒకటోనెంబర్ స్థానం, తొమ్మిది అసెంబ్లీ స్థానాల విషయమై అధికార, మిత్రవాద కమ్యూనిస్టు పార్టీలు, రివల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీ ఒక అంగీకారానికి రాలేకపోయాయి.

ఢిల్లీ పోలీస్ కర్మచారి సంఘ గుర్తింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 13—ఢిల్లీ పోలీస్ నాన్‌గెజిటెడ్ కర్మచారి సంఘాన్ని కేంద్ర హోంమంత్రిత్వశాఖ గుర్తించింది. ఇది సర్వీస్ అసోసియేషన్ అని ప్రెస్‌యూనియన్ కాదని పేర్కొనబడినది.

ఆగ్నేయాసియా వ్యవసాయాభివృద్ధి నిధిలో ఢిల్లీ చేరిక

—అత్యవసరమని జపాన్ పత్రిక సూచన

టోక్యో, డిసెంబర్ 13 -

ఆగ్నేయాసియా వ్యవసాయాభివృద్ధి నిధిలో ఇండియాను భాగస్వామిగా చేర్చుకొనాలని జపాన్‌లోని ప్రముఖ వార్తా పత్రిక "అసాహిషింబున్" నిన్న గట్టిగా విజ్ఞప్తిచేసింది.

దాదాపు కోటి మంది చదివే ఈ పత్రిక "అసాహిషింబున్" తన సంపాదకీయంలో ఇలా పేర్కొన్నది:

"ఆసియన్ అభివృద్ధి బ్యాంకులో ఆసియన్ పెట్టుబడిదారులతో జపాన్ తర్వాత ఎక్కువ పెట్టుబడి పెట్టిన దేశం ఇండియా. అంతే కాక ఆసియన్ అభివృద్ధి బ్యాంకులో ఇండియాను చేర్చుకొంటూ మంత్రుల స్థాయి సమావేశాలలోను, వ్యవసాయ మహాసభలలోను ఇండియాను చేర్చుకొనక పోవడం సముచితంకాదు. అంతేకాకుండా వ్యవసాయాభివృద్ధి నిధిని ఇండియా ఉపయోగించుకొనకపోవడం అనుచితం."

ఆగ్నేయాసియా ప్రాంతానికి ప్రత్యేకంగా నిధిని ఏర్పాటుచేయాలని విపారసుచేస్తూ టోక్యోలో ఇటీవల జరిగిన వ్యవసాయాభివృద్ధి మహాసభను ఈ పత్రిక తన సంపాదకీయంలో విశదంగా విమర్శించింది.

చర్చితలో కనీసం ఎడుగురు ఆహార సంక్షోభపీడిత దేశాలు ఇండియాను అనవసరంగా దూరంచేయడం పొరపాటు కాదా? అని ఆ సంపాదకీయం ప్రశ్నించింది.

ఆ మహాసభలో భవిష్యత్తులో ఆ సంస్థను విస్తృతం చేయడానికి జపాన్ ఎట్టి అభ్యంతరం చెప్పలేదు. కాబట్టి ఆగ్నేయాసియా ప్రాంతానికి మాత్రమే పరిమితం చేయాలని పరిస్థితి గట్టిగా పట్టుబడింది. ఇండియా, ఇతర ఆగ్నేయాసియా దేశాలను ఈ సంస్థ కలుపుకోవలసిన అవసరాన్ని అభివర్ణించిన పత్రిక ఆ సంపాదకీయంలో ప్రస్తావిస్తూ ఇలా పేర్కొన్నది:

"30 కోట్ల డాలర్లతో నిధిని ఏర్పాటుచేసి నప్పటికీ ఇండియాను ఈ నిధిలో చేర్చుకొనవలసిన సందర్భంలో ఈ నిధి కేవలం ఇండియాలో దుర్భిక్ష నివారణ చర్యలకే పరిమితం అవుతుందన్న భయాందోళనలను వ్యక్తం చేశారు.

"అన్ని దేశాల కృషికి ఈ నిధిని పరిమితులైన పద్ధతులలో వినియోగ చేయడం సాధ్యమని మేము భావిస్తున్నాము.

"ఈ ప్రాంతంలో తక్కిన దేశాలకు ఇండియా సాంకేతిక సహాయాన్ని గురించి విస్తావిస్తూ ఆ సంపాదకీయంలో ఇలా వ్రాశారు:

"ఇండియా దూరప్రాచ్య ఆర్థిక వ్యవహారాల సంస్థలో సాంకేతిక సహకారంలో ఇండియా ప్రముఖ పాత్రధారి. ప్రాంతీయ సహకారం ప్రాతిపదికపై వ్యవసాయాభివృద్ధి కోసం ఆగ్నేయాసియా వ్యవసాయాభివృద్ధి నిధిని విస్తృతం చేసి అందులో ఇండియాను చేర్చుకొనడం అవసరం."

అస్సాం పర్వతప్రాంతాలకు నాగ విద్రోహుల బెదిరింపు

వివాదగ్రస్తమైన సరిహద్దు ప్రాంతాన్ని సర్వే జరపరాదని నోటీసు

షిల్లాంగ్, డిసెంబర్ 13— అస్సాం, నాగాలాండ్ సరిహద్దులలో మేఘాలయ సర్వే కార్యక్రమంలో నిమగ్నమైవున్న అస్సాం రాష్ట్ర సర్వేక్షకులపై సైనికదర్యగైకొనగలమని నాగవిద్రోహులు బెదరించిన కారణంగా సర్వేక్షకులు తమ సర్వే కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నట్టు నిన్న రాత్రి ఇక్కడ విశ్వసనీయవర్గాలు తెలియచేసినవి.

నాగాలాండ్ రాష్ట్రంలోని సిబిసాగర్ జిల్లాలోని మెంపా గ్రామం సరిహద్దుకు సర్దుబాటు చేయబడిన మేఘాలయ సర్వేక్షకులకు నాగ విద్రోహులు ఇచ్చిన నోటీసు ఇక్కడ జరిగిన సర్వేక్షకుల సమావేశంలో చదివి వినిపించారు.

సర్వేక్షకులు ఆ ప్రాంతాన్ని వెంటనే విడిచి వెళ్ళి తమ సర్వేను అస్సాం ప్రభుత్వానికి తెలియచేయగలరని సర్వేక్షకులకు నాగ విద్రోహులు ఒక నోటీసును జారీచేసారని తెలుస్తున్నది.

సర్వేక్షకులు ఆ ప్రాంతాన్ని వెంటనే విడిచి వెళ్ళి తమ సర్వేను అస్సాం ప్రభుత్వానికి తెలియచేయగలరని ఆ వార్తలు తెలుపుతున్నవి

కేరళ గవర్నర్ శ్రీ భగవాన్ సాహాయ్ డిసెంబర్ 12వ తేదీన మాట్లాడుతూ, ప్రజలకు తమ విధులను సంతృప్తికరంగా నిర్వహించడంలో పత్రికలు తోడ్పడాలని సూచించినట్లు ఎన్నికల వార్త.

సంచార విశ్వవిద్యాలయం

అమెరికన్ విద్యార్థులతో 'రిండమ్' నౌక బొంబాయి చేరిక

బొంబాయి, డిసెంబర్ 13— ఎస్.ఎస్. రిండమ్ అను నౌక వ్యాను అనియా దేశం నుంచి నిన్న ఉదయం బొంబాయి వచ్చింది. దీనిలో 400 మంది అమెరికన్ విద్యార్థులు, 45 మంది ప్రొఫెసర్లు వున్నారు. అది ఒక సంచార విశ్వవిద్యాలయంగా వ్యవహరిస్తున్నది.

ఈ నౌక నందరోజులలో ప్రపంచ యాత్ర జరపవలసి వున్నది.

ఈ నౌకలోని అధ్యాపకులు ఓరెంజ్ (కాలిఫోర్నియా) లోని శంకన్ కాలేజికి చెందినవారు. ఈ సంచార విశ్వవిద్యాలయం అక్టోబరు మూడవ వారంలో న్యూయార్క్‌లో బయలుదేరింది.

ఈ నౌకలో గ్రంథాలయం, అధునాతన పరికరాలతో పరిశోధనాలయాలు, క్లాస్‌రూమ్ సౌకర్యాలు వున్నాయి. దానిలోనే తరగతులు జరుగుతాయి.

ఈ సంచార విశ్వవిద్యాలయం బొంబాయిలో నాల్గు రోజులు వుంటుంది. ఇండియా విద్యార్థులు ఉపన్యాసాలు విద్యార్థులు హాజరౌతారు. వారు రెండు బృందాలుగా విడిపోయి, రెండు ఢిల్లీ, ఆగ్రాలకు, మిగిలినవారు అజంతా, ఎల్లోరాలకు వెడతారు.

ఈ సంచార విశ్వవిద్యాలయం ఉత్తర వారంనాడు కొలంబో వెళుతుంది.

సురక్షిత ప్రాచీన చిహ్నంగా సింహాచలం దేవాలయం

హైదరాబాద్, డిసెంబర్ 13— విశాఖపట్టణం జిల్లా సింహాచలంలోని శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయాన్ని సురక్షిత ప్రాచీన చిహ్నంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

తిరవయూరులోని త్యాగరాజ సమాధివద్ద జనవరి 30 వ తేదీన 120 వ ఆరాధనోత్సవం ప్రారంభం కానున్నట్టు తంజావూరు వార్త.

"ఆఫ్రికన్ దేశాలలో వలస అవశేషాలకు కారణం అగ్రరాజ్యాలే"

—జనరల్ అసెంబ్లీలో ఇండియా విమర్శ

న్యూయార్క్, డిసెంబరు 13—

ఆఫ్రికాలో పెక్కు ప్రాంతాలలో ముఖ్యంగా దక్షిణాఫ్రికాలో వలస అవశేషాలు ఇంకా వుండడానికి కారణం దాని మిత్రులైన కొన్ని అగ్రరాజ్యాలు దానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయం చేయడమేనని సమితి జనరల్ అసెంబ్లీలో నిన్న ఇండియా విమర్శించింది.

వలస నిర్మూలనపై సమితి ప్రత్యేక సంఘం ఏర్పాటుపై భారత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి ప్రవంగిస్తూ ఈ పరిస్థితి వల్ల ఇండియా తీవ్ర ఆందోళన చెందుతున్నదని, ఈ సహాయంవల్ల విచారం వెలిబుచ్చుకున్నదని అన్నారు.

పోర్చుగల్ విధానాలు నానాటి పరిస్థితి రానివిగా తయారౌతున్నవని భారత రాయబారి అన్నారు.

ఏడెన్‌కు సమితి ప్రతినిధివర్గం

ఏడెన్‌కు సమితి సంబంధించిన ప్రత్యేక ప్రతినిధివర్గం అన్ని దేశాల సహకారంతో తన పని పూర్తి చేయగలదని ఇండియా ఆశిస్తున్నదని ఆయన అన్నారు.

ఏకీ సమస్యను గురించి ప్రస్తావిస్తూ జనరల్ అసెంబ్లీ ధర్మకర్తృత్వ సంఘం ఇటీవల ఆమోదించిన తీర్మానంపట్ల శ్రీ పార్థసారథి హర్షం వెలిబుచ్చారు. అసెంబ్లీ తీర్మానాలను బ్రిటన్ భారతరుచేయడంలేదని కూడా ఆయన విమర్శించారు.

ఏడెన్ దీవులలో నిలిచిన ఆటుపుమధ్య దీవికణ తీసుకొనివచ్చి మైనారిటీ యూరోపియన్ల ప్రయోజనాలను కాపాడుకొనే ప్రయత్నం బ్రిటన్ అవలంబిస్తున్నదని భారత ప్రతినిధి సరికంగా విమర్శించారు.

వలసతత్వం, సామ్రాజ్య వాదం అతి

(1వ పేజీ తరువాయి)

టికి ఆ విధానాలకు ప్రభుత్వం తిలాంజలి పుచ్చుకుందని అమెరికా చెప్పారు.

సరిహద్దులలో ప్రమాదం

సరిహద్దులలో ప్రమాదం ఇంకా తొలగిపోలేదని, దేశంలో పూర్తి శాంతి నెలకొనడం ఆర్థిక పరిస్థితి మెరుగు పడేశాయని దేశ భద్రతను పూర్తి హామీ లేనంత వరకు ఇండియా గాంధీ అన్నారు.

కష్టించి సంపాదించుకొన్న స్వాతంత్ర్యం పరిరక్షణలో పొలాలలో రైతులు, కార్మికులు గురుతరమైన పాత్ర నిర్వహించవలసి వున్నదని ఆమె ఉద్బోధించారు.

"అస్సాం పర్వతప్రాంతాలకు నాగ విద్రోహుల బెదిరింపు"

సర్వే జరపరాదని నోటీసు

షిల్లాంగ్, డిసెంబర్ 13— అస్సాం, నాగాలాండ్ సరిహద్దులలోని మేఘాలయ సర్వే కార్యక్రమంలో నిమగ్నమైవున్న అస్సాం రాష్ట్ర సర్వేక్షకులపై సైనికదర్యగైకొనగలమని నాగవిద్రోహులు బెదరించిన కారణంగా సర్వేక్షకులు తమ సర్వే కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నట్టు నిన్న రాత్రి ఇక్కడ విశ్వసనీయవర్గాలు తెలియచేసినవి.

నాగాలాండ్ రాష్ట్రంలోని సిబిసాగర్ జిల్

ఇండియాపై పాక్ ప్రతీకార చర్య

ఫరాకా బరాజ్‌కి వ్యతిరేకంగా పద్మా ప్రాజెక్టును చేపట్టినట్టు వార్త

తూర్పు సరిహద్దున కూడా మరొక ఇచ్చోగిల్ కాల్వ నిర్మాణానికి కరాచీ సన్నాహాలు

కృష్ణనగర్, డిసెంబరు 12—

ఫరాకా బరాజ్‌ని ఇండియా నిర్మించడం దృష్ట్యా ప్రతీకారచర్యగా పాకిస్తాన్ పద్మానది కంట్రోల్ పథకాన్ని రూపొందించినట్టు ఇక్కడకు సరిహద్దు అవతలి నుంచి అందిన సమాచారం ద్వారా తెలియవచ్చింది.

పద్మ-కరోకాన ప్రాజెక్టు అంతర్భాగంగా తూర్పు పాకిస్తాన్ ఈ చర్యను గైకొంటున్నది.

పద్మా ప్రాజెక్టు వివరాలు వెంటనే అందక పోయినప్పటికీ తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం ఇందుకు 5.3 కోట్ల రూపాయలను కేటాయించినట్టు తెలుస్తున్నది.

పద్మానదినుంచి పాకిస్తాన్ భూభాగంలో ప్రారంభమైన జలాంగి నదిపై బరాజ్ నిర్మిస్తారు. దీనివలన ఇండియా భూభాగంలో ఈ నదిద్వారా వచ్చే నీరు అపినేయడం జరుగుతుంది.

ఇండియాలోని కరింపూర్, తహత్రా జిల్లా ప్రాంతంలోని ప్రజలు ఈ నదినీటిపై ఆధారపడి సాగుచేస్తున్నారు. నదియా జిల్లా మొత్తం దీనివలన తీవ్రంగా దెబ్బతిగలదు.

జలాంగి. మతలంగి నదులలోని నీటిని ఇప్పుడు ఎండిపోయివున్న బైరవ్ నదిలోకి మళ్ళించడానికి పాకిస్తాన్ సంకల్పించినట్టు తెలుస్తున్నది.

తూర్పు సరిహద్దున కూడా మరొక ఇచ్చోగిల్ కాల్వను నిర్మించడం పాకిస్తాన్ ఆలోచనలో కన్పిస్తున్నది.

శ్రీ లిమాయే చేసిన ఆరోపణలు పూర్తిగా సత్యదూరం

శ్రీ పాటిల్ ప్రకటన

బొంబాయి, డిసెంబరు 12 — సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే మొన్న తనపై చేసిన ఆరోపణలన్నీ పూర్తిగా సత్యదూరమైనవని రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు పేర్కొన్నారు.

ఆ ఆరోపణలన్నీ కేవలం ఎన్నికల ఎత్తుగడగా చేసినవనే శ్రీ పాటిల్ అభిప్రాయపడ్డారు.

శ్రీ మధులిమాయే మొన్నఇక్కడ వార్తా విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంటులో తాను ముగ్గురు కేంద్ర మంత్రులపై చేసిన ఆరోపణలను పునరుద్ఘాటించారు. ఈ ఆరోపణలపై న్యాయ విచారణ జరిపించాలని లేదా పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించాలని శ్రీ లిమాయే కోరారు.

శ్రీ లిమాయే చేసిన ఆరోపణల విషయమై శ్రీ పాటిల్ ప్రస్తావించి, ఈ ఆరోపణలను పార్లమెంటులో శ్రీ లిమాయే, మరికొందరు చేశారని, వీటి కన్నిటి తాను సరియైన సమాధానాలిచ్చానని శ్రీ పాటిల్ తెలియచేశారు.

ఈ ఆరోపణల విషయాన్ని ఎట్టి పద్ధతులతో ఏ కమిటికి నివేదించ నవసరం లేదని లోకసభ స్పీకరుకూడా రూలింగ్ ఇచ్చినట్టు శ్రీ పాటిల్ వెల్లడించారు.

బొంబాయిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

బొంబాయి, డిసెంబరు 12— బొంబాయి నగరంలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను ఆహ్వానించడానికి బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కార్యకర్తల నిర్ణయించింది.

బొంబాయి సి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎస్. జి. బేర్ డిసెంబర్ 20 వ తేదీ తర్వాత ఎన్నికల ప్రచార ఉద్యమాన్ని ప్రారంభించుటకు రావలసినదిగా కాంగ్రెస్ అధ్యక్షుని ఆహ్వానించారు. బొంబాయి నగరంలోని అన్ని నియోజక వర్గాలలోను కాంగ్రెసు ఎన్నికల ప్రచార వ్యవస్థ ఏర్పరచబడింది.

అలహాబాద్ హైకోర్టు గుమస్తాల సమ్మె

పని నిర్వహణకు అంతరాయం

అహమ్మదాబాద్, డిసెంబరు 12— అలహాబాద్ హైకోర్టులోని 400 మంది గుమస్తాలు నేడుకూడా సమ్మెనుకొనసాగించడంతో రెండవరోజు కోర్టుపని నిలిచిపోయినది.

గుమస్తాలతోపాటు వివిధ సెక్షన్లు మూసివేయబడ్డాయి. న్యాయమూర్తులు సైతం గ్రామర్కూడా సమ్మెలో పాల్గొన్నారు. సెక్రటేరియట్ గుమస్తాలతోపాటు వేతనాలను ఇవ్వాలని గుమస్తాలు కోరుతున్నారు.

ఇతర ప్రభుత్వ కార్యాలయాలలోకూడా ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు.

నాగభూమిలో పోరాటవిరమణ గడువు

జనవరి నెలాఖరువరకు పొడిగించే అవకాశం

కోహిమా, డిసెంబరు 12 — జనవరి నెలాఖరు వరకు నాగభూమిలో పోరాట విరమణ పొడిగించబడింది.

పోరాట విరమణకు ప్రస్తుత వ్యవధి డిసెంబరు 15 వరకు ఉన్నది.

నాగ విద్రోహులు, ప్రభుత్వ అధికారుల స్థాయిలో సమావేశాన్ని ఏర్పరచే ప్రయత్నంకూడా కొనసాగుతున్నది. ప్రధాని శ్రీమతి గాంధి కోహిమాకు వచ్చిన తర్వాతగాని ఈ సమావేశం ఎప్పుడు జరిగేది నిర్ధారణ కాదు. ఈ నెలాఖరులోగా శ్రీమతి గాంధి కోహిమాకు రాగలరు.

కాంగ్రెసు కేంద్ర ఎలెక్షన్ కమిటీ

న్యూఢిల్లీ, డిసెంబరు 12— మిగతా రాష్ట్రాలలో వచ్చే ఎన్నికలలో పోటీకి కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించడానికి ఈనెల 16 నుంచి కాంగ్రెసు కేంద్ర ఎలెక్షన్ కమిటి రోజూ సమావేశ మవుతుంది.

వ్రస్తుత షెడ్యూలును అనుసరించి 16 వ తేదీన ఆంధ్ర అభ్యర్థుల జాబితాను ఎలెక్షన్ కమిటి ప్రచురిస్తుంది. మైసూరుకాంగ్రెస్ అభ్యర్థుల లిస్టు 22 వ తేదీన పరిశీలన వస్తుంది.

మేలిరకం బంగాళాదుంప విత్తనాలు

సిమ్లా, డిసెంబర్ 12— ఎక్కువసంఖ్యలో మిశ్రమ రకం బంగాళాదుంప విత్తనాలు ఇక్కడ కేంద్ర అభివృద్ధి పరిశోధన కేంద్రంలో రూపొందించబడినవి.

ఈ రకాలు తెగుళ్ళను క్రిమి కీటకాలను తట్టుకోగలవు. ఈ రకం విత్తనాలు వేసి కొందరు రైతులు రెండింతల పంటను సాధించారు.

ప్రపంచ సమస్యలపై డీన్ రస్క్, చాగ్లా చర్చలు: ఢిల్లీ విమానాశ్రయంలో

న్యూఢిల్లీ, డిసెంబర్ 12—

ఇండో-అమెరికన్ సంబంధాలపైన, అంతర్జాతీయ సమస్యలను గురించి ఇండియా విదేశాంగమంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా, అమెరికన్ విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ నేడు చర్చించారు.

శ్రీ రస్క్ బాంగ్‌కాక్ నుంచి టెహరాన్ వెడుతున్నారు. ఆయన ప్రయాణం చేస్తున్న విమానం పెట్రోల్ పోసుకొనడానికి దారిలో ఇక్కడ కొద్దిసేపు ఆగినది.

నేటి మధ్యాహ్నం రస్క్ ప్రయాణం చేస్తున్న ప్రత్యేక విమానం 1.30 గంటలకు పాలం విమానశ్రయానికి వచ్చినది. తిరిగి 3.45గంటలకు డీన్ రస్క్ టెహరాన్ వెళ్లారు. అక్కడ నుంచి నాటో సమావేశంలో పాల్గొనడానికి ఆయన పారిస్ వెడతారు.

మధ్యాహ్నం రస్క్ ప్రయాణం కొనసాగుతున్నప్పుడు ఆయన తన సహచరులతో మాట్లాడుతూ ఇండియా, అమెరికా మధ్య సమస్యలపై సమగ్ర చర్చ జరిగిందని తెలిపారు.

చర్చించిన అంశాలను డీన్ రస్క్, శ్రీ చాగ్లా వెల్లడించబడిపోయినప్పటికీ వియత్నాం సమస్య చర్చించారని సూచనప్రాయంగా తెలియచేయబడింది. అరగంటకు పైగా సంప్రతింపులు జరిగాయి.

ఇండియాకు ఆహార ధాన్యాల సప్లయిని నిలిపివేయాలని అమెరికా కాంగ్రెసు దృష్ట్యా ఏర్పడిన పరిస్థితినికూడా చర్చించినట్టు తెలుస్తున్నది.

డీన్ రస్క్ ఎట్టి పత్రికా ప్రకటన చేయలేదు. అయితే శ్రీ చాగ్లా పత్రికలవారితో మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణంలో సంప్రతింపులు జరిగినట్టు తెలిపారు. సంప్రతింపుల పర్యవసానంగా ఏదో ఒక పరిష్కారం గురించే ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

"పరిష్కారం"గురించి శ్రీ చాగ్లా వివరించడానికి నిరాకరించారు.

కిసమస్ సందర్భంలో వియత్నాంలో యుద్ధ విరమణ విషయం చర్చించారా అని ప్రశ్నించగా "మేము ప్రపంచ పరిస్థితి అంతా సమీక్షించాము. అమెరికా, ఇండియా ప్రజలను ఆందోళన పరచే పెక్కు సమస్యలను చర్చించాము" అని శ్రీ చాగ్లా అన్నారు.

అంతకు పూర్వం డీన్ రస్క్ ఇండియాలోని అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్‌తో చర్చలు జరిపారు.

జీవితభీమా సంస్థ డెవలప్‌మెంట్ ఆఫీసర్ల సమ్మె

డివిజనల్ కార్యాలయాల ముందు బైఠాయింపు

హైదరాబాద్, డిసెంబర్ 12— రాష్ట్రంలోని జీవిత భీమా సంస్థ డెవలప్‌మెంట్ ఆఫీసర్లందరు నేడు తమ డివిజనల్ కార్యాలయాలవద్ద విజయవంతంగా బైఠాయింపు సమ్మె చేశారు.

డెవలప్‌మెంట్ ఆఫీసర్ల ఆందోళన పలితంగా హైదరాబాద్ డివిజన్‌లోనే డిసెంబర్ ఒకటినుంచి నేటివరకు 1.13 కోట్లరూపాయల మేరకు వ్యాపారానికి నష్టం వాటిల్లినదట.

జీవిత భీమా సంస్థ ఈ పక్షంరోజులలో 30 కోట్ల రూపాయల వ్యాపారం నష్టపోయినట్టు తెలుస్తున్నది. భీమా సంస్థలో డెవలప్‌మెంట్ ఆఫీసర్ల సంఖ్య తొమ్మిది వేలు.

జీవితభీమా సంస్థ పరిపాలనా నిర్బంధికి నెలా పదిహేను రోజుల బోనస్ ఇస్తూ, తమకు ఒకనెలకు మాత్రమే బోనస్ ఇస్తున్నారని వారు అంటున్నారు.

ఇన్సూరెన్స్ పిటిషన్ నిర్బంధికి జీవన వ్యయ సూచికతో కరువుభత్యాన్ని కలిపి, ఆ సౌకర్యాన్ని డెవలప్‌మెంటు ఆఫీసర్లకు వినియోగించరాని కూడా అంటున్నారు.

ఆందోళనలో భాగంగా, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు కొత్త వ్యాపారాన్ని మానివేశారు.

డిసెంబర్ 15 వ తేదీనుంచి ఢిల్లీలో సమావేశమయ్యే డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ జాతీయ సమాఖ్య కార్యవర్గం భవిష్యత్ కార్యక్రమంపై నిర్ణయం చేస్తుంది.

చిననిండ్రకొలనులో అగ్ని ప్రమాదం

ఆరు లక్షల రూపాయల ఆస్తికి నష్టం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, డిసెంబరు 12— తాడేపల్లిగూడెం తాలూకా చినవింద్ర కొలను గ్రామంలో నిన్న సాయంత్రం అగ్ని ప్రమాదం జరిగింది.

ఈ ప్రమాదం వల్ల మూడు పందల ఇళ్ళు తగలబడి పోయాయి. ఒక ఆవు దూడ ప్రమాదానికి గురియై చనిపోయింది.

ఆరు లక్షల రూపాయల విలువగల ఆస్తి నష్టమయింది.

కానవత్యుణ శ్రీ చింతలపాటి వీ. ప్రసాద మూర్తిరాజు అగ్ని బాధితులకు తోడ్పడ వసతులు ఏర్పాటు చేశారు.

144 సెక్షన్ పొడిగింపు

తాలూకా మేజిస్ట్రేటు శ్రీ ఏ. వి. సుబ్బారావు ఈ నెల అయిదు వరకు 144 సెక్షను అమలును పొడిగిస్తూ ఆర్డర్లు జారీ చేశారు.

అగ్నిప్రమాదంలో ఇద్దరి మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 12— గుంటూరుజిల్లా ఒంగోలు సమీపంలోగల కన్నమనేనివారిపాలెంలో నిన్న అగ్ని ప్రమాదం జరిగింది. నాలుగు సంవత్సరాల బాలుడు, ఒక ముసలవ్వ శ్రీ మరణించింది.

అన్నం వండుకుంటూ వుండగా వారుండే గుడిసెకు నిప్పంటుకున్నది. మంటలు పొరుగు ఇండ్లకు కూడా వ్యాపించాయి. 18 వేల నష్టం ఈ అగ్నిప్రమాదంలో జరిగినదని అంచనా.

శ్రీ జె. వి. నరసింగరావు

ఎలెక్ట్రిసిటీబోర్డు అధ్యక్ష పదవికి రాజీనామా చేయగలరని వార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 12— శ్రీ జె. వి. నరసింగరావు స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు అధ్యక్ష పదవికి డిసెంబరు 15 నుంచి రాజీనామా చేయగలరని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఇటీవల వరదలు, తుఫానువల్ల దురదృష్టకరమైన పరిస్థితి ఏర్పడినదని, ఇందుకు బాధ్యత వహించి రాజీనామా చేయగలరని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ట్రాంబే అణుశక్తి కర్మాగారంలోని ఎలక్ట్రానిక్స్ విభాగం

హైదరాబాదుకు తరలించరాదని ప్రధానికి బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

బొంబాయి, డిసెంబరు 12—ట్రాంబేలోని అణుశక్తి కర్మాగారంలోని ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి విభాగాన్ని హైదరాబాదుకు తరలించాలన్న ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ భేర్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి విజ్ఞప్తి చేశారు.

ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి విభాగాన్ని హైదరాబాదుకు బదిలీ చేయడంవల్ల అణుశక్తి సంస్థకు చెందిన వేలాది ఉద్యోగులు నిరుద్యోగులు కావలసివస్తుందని తాను పంపిన టెలిగ్రాంలో శ్రీ భేర్ విజ్ఞప్తి చేశారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ కూడా ఇదే విధంగా కొంతకాలం క్రితం ప్రధానికి విజ్ఞప్తి చేయడం జరిగింది.

పత్రికారచనలో ఉన్నత ప్రమాణాల నిర్వహణకు కృషి

ప్రెస్‌కౌన్సిల్ తొలిసమావేశంలో శ్రీ మథోల్కర్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 12— ఇటీవల ఏర్పాటు చేయబడిన ప్రెస్ కౌన్సిల్ తొలి సమావేశం నేడిక్కడ జస్టిస్ జె. ఆర్. మథోల్కర్ అధ్యక్షతన జరిగింది.

పత్రికా స్వాతంత్ర్యాన్ని, హక్కులను పరిరక్షించుకోవడంతోపాటు జర్నలిజంలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడానికి ప్రెస్ కౌన్సిల్ కృషిచేయగలదని శ్రీ మథోల్కర్ తమ ప్రవచనంలో వివరించారు.

ప్రెస్ కౌన్సిల్ చిన్న కమిటీగా ఏర్పడి, జర్నలిస్టులకు వియమ పరిరూపొందించడం, ఏర్పాటును పరిశీలించడం జరగాలని, అప్పుడు ఈ ప్రధానోద్దేశ్యాలను ప్రెస్ కౌన్సిల్ నెరవేర్చగలదని శ్రీ మథోల్కర్ పేర్కొన్నారు.

ఏలూరులో యువతి ఆత్మహత్య

హైదరాబాద్ డిసెంబర్ 12.ఏలూరులో 18 సంవత్సరాల యువతి ఆడపల్లి బాల ఆత్మహత్య చేసుకున్నదని అధికార సమాచారం అందినది.

ఇబ్బందులను కల్పించే కొన్ని దేశాల ప్రవర్తన

ఎట్టి ఒత్తిడులకు మన దేశం లొంగబోదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటన

అహ్మదాబాద్, డిసెంబర్ 12—

భారత ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్న కొన్ని దేశాలు ఇటీవల ఇబ్బందులను సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాయని మనపై ఒత్తిడి తేవడానికి చూస్తున్నాయని, అయినా భారతదేశం ఎట్టి ఒత్తిడులకు లోను కాబోదని ప్రధాని శ్రీమతి గాంధి ఇక్కడ ప్రకటించారు.

ఇక్కడ పెద్ద బహిరంగ సభలో ప్రధాని శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ, ప్రస్తుత ఆర్థిక కష్టతల నుంచి దేశాన్ని అధిగమించ చేయడానికి ప్రజలు పట్టుదలతో కృషి చేయాలని, రాజకీయ చరక్షణా లేని విదేశ సహాయాన్నే స్టాండింగ్ కమిటీ అహ్వానించాలి, అవసరమైతే విదేశీ సహాయం లేకుండానే దేశ అభివృద్ధికి కార్యక్రమాలను సిద్ధం చేయాలని కోరారు.

తగినంత విదేశీ సహాయం దొరకకపోతే ప్రజలు ఎక్కువ భారాన్ని వహించవలసి వస్తుందని, దేశప్రజలు ఎట్టి త్యాగాలనైనా కలుగజేయడానికి సిద్ధపడగలరని తమకు విశ్వాసం కలదని, శీఘ్రగతిని దేశ అభివృద్ధికి పూర్తి సహకారాన్ని ప్రజలు ఇవ్వాలని ప్రధాని కోరారు.

రూపాయి విలువ తగ్గింపును ప్రస్తావిస్తూ విదేశ ఒత్తిడివల్ల ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకున్నదని అంటడం పొరపాటు. ప్రపంచ బ్యాంకు రూపాయి మారకం రేటు తగ్గించమని పలుమార్లు ఇచ్చిన మాట నిజమే. నేడు మన ఆర్థిక నిపుణులు కూడా ఈ అభిప్రాయంతో ఏకీభవించారని రూపాయి విలువ తగ్గింపు పర్యవసానాలు క్రమంగా కానవస్తాయని, పూర్వం గుమతి చేయని సరకులను ఇప్పుడు మన దేశం ఎగుమతి చేస్తున్నదని ఆమె అన్నారు.

గోవధ నిషేధ ప్రదర్శకుల ప్రయత్నం

ప్రధాని శ్రీమతి గాంధి ప్రసంగించే సభను చెదర గొట్టడానికి గోవధ నిషేధ ప్రదర్శకుల ప్రయత్నం చేశారు. ఆందోళనలు, నిరశన దీక్షలు కొనసాగినంత కాలం ఈ అంశంపై తాము ఏమీ చేయబోమని ప్రధాని ఈ సభలో ప్రకటించారు.

ప్రధాని కొంత ప్రదర్శకుల గోలను లెక్కచేయలేదు. వది విమిషాలనేవు వారి గోల నడిచింది. దాపై ప్రధాని గోవధను నిషేధించమనేవారు అని అటికి చదివి తున్నారు కొంటారని అన్నారు గోవధ నిషేధించవలసినగుజరాత్‌లాంటి రాష్ట్రాలలోకూడా ఈ సమస్యపై ఆందోళన జరుగుతుండడం తమకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్న దన్నారు. బ్రిటిష్‌వారు మనదేశాన్ని ఇంతకాలం పరిపాలించినా అప్పుడు ఈ సమస్యపై ఆందోళన చేయడానికి ఎవరూ సాహసించలేదని ప్రధాని అన్నారు. ఆందోళనలకు, నిరశనవ్రతాలకు ప్రభుత్వం లొంగదని, ఆంధ్రలో ఉక్కు ఫ్యాక్టరీకై ఆందోళన జరిగినప్పుడు కూడా ప్రభుత్వం ఇదే విధంగా వ్యవహరించినదని ప్రధాని అన్నారు.

బీహార్‌లోని తీవ్ర క్షామపరిస్థితిని ప్రస్తావించారు. ఆందోళనలపై చేసే ఖర్చుకో గోవుల వంశీమాంసకీకృషిచేయవచ్చునన్నారు. భారతదేశంలో చనిపోయినంతగా పశువులు అలనికి మరే దేశంలో మా చనిపోవడం లేదన్నారు.

మహిళలకు క్లబ్బు అవశ్యకత

హిందూపురంలో సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హిందూపురం, డిసెంబరు 13 — రోటరీ డిస్ట్రిక్టు 317 గవర్నరు శ్రీ ఎ.వి. రామానంద్ స్థానిక రోటరీ క్లబ్బును మొన్న సందర్శించిన సందర్భంగా టౌన్‌హాలులో బహిరంగసమావేశం జరిగినది, క్లబ్బు కార్యదర్శి శ్రీ కె. ఎన్. వి. చలపతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. చంద్రశేఖరరావు సందేశాలను చదివారు.

రోటరీయన్ల బాధ్యతలను శ్రీరామానంద్ వివరిస్తూ, పిల్లల పాత్రుత్వానికై అయిదు వేలమ విలువ మిచ్చిన దాత శ్రీమతి అదిలక్ష్మమ్మ విరాళాన్ని కొనియాడారు. మైసూరు రాష్ట్రపు కోలార్ జిల్లా గౌరిబిదనూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ హెచ్. వి. పంతులు కన్నకూడా ప్రసంగించారు. శ్రీమతి విద్యావతి రామానంద్ వివిధ పోటీలలో నెగ్గిన విద్యార్థులకు బహుమతులు పంచారు. మహిళలకు రోటరీ క్లబ్ ఏర్పరచాలని, ఆ విధంగా చదువుకొన్న మహిళలకు సేవాతత్పరతను అలవరచుకొనేటట్టు అవకాశమివ్వాలని శ్రీమతి రామానంద్ సూచించారు.

స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని కుమారి కె.వి. విజయ, స్థానిక కళాశాల అధ్యక్షుడు శ్రీ ఎ.ఎస్. రాజారావు లలిత సంగీతం వినిపించారు. క్లబ్ ఉపాధ్యక్షులు శ్రీ కె.ఎల్. రామలింగం వందన సమర్పణం చేశారు.

ముస్లిం బాలికల అరబిక్ పాఠశాల వార్షికోత్సవం

హిందూపురం, డిసెంబరు 13— స్థానిక ముస్లిం బాలికల అరబిక్ పాఠశాల పదుర వార్షికోత్సవం బెంగుళూరు పబ్లిక్రిషాద్ అరబిక్ కళాశాల ప్రధానాధ్యక్షులు జనాబ్ మౌలానా అబ్దుల్ వాయిద్ అధ్యక్షతన మొన్న జరిగినది. శ్రీయుతులు మౌలానా మహమ్మద్ యూసుఫ్, మౌలానా హఫీజ్ ఖారీ మహమ్మద్ ఉమర్ ప్రసంగించారు. పాఠశాల విద్యాదాన సంస్థాధ్యక్షులు జనాబ్ వి. ఎ. సుహూర్ సాహెబ్ వార్షిక నివేదికను సమర్పించారు.

పురపాలకసంఘం మాజీ అధ్యక్షులు జనాబ్ హాజీ వి. ఎ. షహీద్ సాహెబ్ పాఠశాల విద్యార్థులను ఆశీర్వదించి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మహబూబ్ సాబ్ కృషిని, సేవా నిరతిని శ్లాఘించారు. జనాబ్ సుహూర్ సాహెబ్ వందన సమర్పణ చేశారు.

బొంబాయి, డిసెంబర్ 12— బొంబాయి తూర్పు నియోజకవర్గంనుంచి వచ్చే ఎన్నికలలో లోకసభకు పోటీ చేయదానికై స్టాండింగ్ కమిటీ సభ్యుడు శ్రీ ఎస్. జి. బార్వే ఈ నెల 20 వ తేదీ నాడు రాజీనామా ఇస్తున్నారు.

న్యూయార్కు బాటసరి

న్యూయార్కు, డిసెంబర్ 12

ఓపెనింగ్ 22.50

రాజకీయ పతనాన్ని తెచ్చిన కాంగ్రెసు

ఢిల్లీ సభలో ఆచార్య రంగా తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 12—

ప్రాథమిక హక్కులను కాంగ్రెసు అవహరిస్తున్నదని, రైతుల భూకమతాలపై దాడి చేస్తున్నదని, మున్నెన్నడు చరిత్రలో కని విని ఎరుగని రీతిగా రాజకీయ పతనావస్థను తీసుకొచ్చినదని స్వతంత్రపార్టీ చైర్మన్ ఆచార్య ఎన్. జి. రంగా నేడు విమర్శించారు.

స్వతంత్రపార్టీ నాల్గవ జాతీయ సమ్మేళనంలో ఆచార్య రంగా మాట్లాడుతూ ప్రజల నిత్య జీవితవిధానంపై కూడా కాంగ్రెసు ప్రభుత్వం రోజురోజుకు అధికంగా కంట్రోల్స్ విధిస్తున్నదని అన్నారు.

రాజ్యాంగం 17వ సవరణద్వారా రైతులపై ప్రభుత్వం దాడిచేసినదని, వారి హక్కులను హరించినదని ఆచార్య రంగా అన్నారు.

జన కాంగ్రెసు ఏర్పాటుపట్ల ఆచార్య రంగా హర్షం ప్రకటించారు.

జన కాంగ్రెసుకూడా ఇతర ప్రజాస్వామిక శక్తులతో చేతులు కలిపి, కాంగ్రెసు నిరంకుశ విధానాల ప్రతిఘటనా శక్తిని పెంపొందించాలని ఆయన అన్నారు.

ఇంకా పెక్కుమంది అధికార కాంగ్రెసును ప్రతిఘటించేందుకు సిద్ధపడగలరనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తపరచారు.

రాజాజీ ప్రసంగం

కాంగ్రెసును ఓడించి, ఇండియాను "ఇండియాకు" అన్నగించే పర్యంతరం స్వాతంత్ర్యం పోకూడదు అగబోదని స్వతంత్రపార్టీ వ్యవస్థాపకులు శ్రీ సి. రాజగోపాలాచారి నేడు హెచ్చరించారు.

స్వతంత్రపార్టీ జాతీయ సదస్సులో శ్రీ రాజాజీ ప్రసంగిస్తూ కాంగ్రెసును కొంగించిన పక్షంలో శక్తుని ప్రభుత్వం అధికారంలోకి రాగలదని అన్నారు.

సదస్సుకు రాజాజీ ప్రారంభోత్సవం చేస్తూ కాంగ్రెసు పరిపాలనతో దేశం విసుగెత్తినదని, కాంగ్రెసు పాలన పతనం చెందుతున్నదని అన్నారని అన్నారు.

వివరించగా దక్షిణ భారతదేశ కాంగ్రెసు ఉత్సవాలను ఏర్పాటు చేస్తున్నదని అధికారంలో వున్నందున వచ్చే అక్రమలాభాలు, అమెరికానుంచి తీసుకువస్తే ఆహార ధాన్యాలు కాంగ్రెసును తమ పక్షాన్ని రక్షించలేవని రాజాజీ విమర్శించారు.

కర్ణాటకంలో పోరాటాలు లేవని, కాంగ్రెసును తొలగించి, దాని స్థానే మరొక ప్రభుత్వాన్ని స్థాపించాలని ఆయన అన్నారు. ఇందుకు చిత్తశుద్ధితో ప్రయత్నించాలని ఆయన కోరారు.

గోవాలో రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టడంలో పరిపక్వత తనకు తెలియడం లేదని, అదే సూత్రాన్ని సాధారణ ఎన్నికలకు ముందు ఇతర రాష్ట్రాలలోకూడా ఎందుకు ప్రవేశపెట్టరని రాజాజీ ప్రశ్నించారు.

కాంగ్రెసును అధికారంనుంచి తొలగించే పోరాటం కాంగ్రెసు పోరాటం కాదని, నైతిక పోరాటమని రాజాజీ అన్నారు.

వ్యక్తి స్వేచ్ఛ హరించబడుతున్నదని నానిని పునరుద్ధరించాలని ఆయన అన్నారు.

గాంధీజీ ఉద్యమాన్ని తాము కొనసాగిస్తున్నట్టు రాజాజీ పేర్కొన్నారు. ఈ పోరాటాన్ని నిర్విరామంగా ఎన్నినంవత్సరాలపాటు అయినప్పటికీ కొనసాగించగలమని ఆయన అన్నారు.

బీహార్ ప్రజల బాధితుల విధికి నిరాశపట్టణం జిల్లా ప్రజలు రు 20 వేల విరాళం ఇచ్చారు.

వియత్నాం విషయంలో అమెరికా జోక్యం

అన్యరాజ్యప్రమేయ రాహిత్య ప్రకటనకు విరుద్ధమని సమితి సంఘంలో రష్యా విమర్శ

న్యూయార్క్, డిసెంబరు 12—

అన్యరాజ్య ప్రమేయ రాహిత్యంపై ఐక్యరాజ్య సమితి చేసిన ప్రకటనను ఉల్లంఘించి అమెరికా తన సైనిక జోక్యాన్ని వియత్నాంలో విస్తరింపజేస్తున్నదని సోవియెట్ యూనియన్ విన్న అమెరికాను విమర్శించింది.

సమితి ప్రధాన రాజకీయ సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ రష్యాపై విమర్శచేసింది.

అమెరికా, మరి 108 పశ్చరాజ్యాలు 1965లో అన్యరాజ్యప్రమేయ రాహిత్యం ప్రకటనను సూచిస్తూ చేసిన సూచనలను తీర్మానాన్ని ఈ సంఘం చర్చిస్తున్నది.

అణుశక్తి ఈ ప్రకటనపై సాక్ష్యాలను రాజ్యాలు వేర్వేరు అర్థాలను చెబుతున్నవి. ఈ ప్రకటన వియత్నాంలో అమెరికా దూరమవుతు వర్తిస్తుందని సోవియెట్ యూనియన్, దాని మిత్రరాజ్యాలు వాదిస్తున్నవి. ఇది విద్రోహ చర్యలను ప్రోత్సహించే కమ్యూనిస్టులకు వర్తిస్తుందని అమెరికా దాని మిత్ర రాజ్యాలు వాదిస్తున్నవి.

వియత్నాంలో అమెరికా సాయపడోక్యం ప్రసంగించడంకి గొప్ప ప్రమాదకారి అని సోవియెట్ ప్రతినిధి విక్టోరియా ఫెడరెంకో ఈ సమావేశంలో చెప్పారు.

వియత్నాంలోను డొమినికన్ రిపబ్లిక్‌లోను అమెరికా జోక్యాన్ని అమెరికా మిత్రరాజ్యాలైన లాటిన్ అమెరికాదేశాలు విరక్తిస్తున్నందుకు ఆయన గర్హించాడు.

అన్ని రకాల జోక్యాలకు సాయుధ పరోక్ష లేక ప్రత్యక్ష విద్రోహ చర్యలను నిషేధించడానికి వీలుగా సూపాయిదా తీర్మానాన్ని పరిశీలించడానికి సోవియెట్ యూనియన్ అంగీకరించగలదని ఫెడరెంకో అన్నారు.

విద్రోహ చర్యల విషయంలో అమెరికా గూఢచారి సంస్థ చర్యలవల్ల సోవియెట్ యూనియన్, దాని మిత్ర రాజ్యాలు ఆందోళన చెందుతున్నవని ఫెడరెంకో అన్నారు.

అమెరికా ప్రతినిధి హార్డింగ్ బార్న్‌స్ ప్రసంగిస్తూ, అన్యరాజ్య ప్రమేయ రాహిత్య సమస్యను సోవియెట్ యూనియన్ ప్రచారానికి వినియోగిస్తున్నదన్న అభిప్రాయాన్ని పునరుద్ఘాటించారు.

ఆహార కల్తీ నిరోధక చట్టం

న్యూఢిల్లీ, డిసెంబర్ 12— నాల్గవ ప్రణాళికా కాలంలో ఆహార పదార్థాల కల్తీ నిరోధక చట్టం క్రింద కేంద్ర వ్యవస్థను, రాష్ట్రాలలో రాజధాని ఏర్పరచే ప్రతిపాదన పరిశీలనలో వున్నది.

ఈ చట్టం క్రింద ఆహార ఇన్‌స్పెక్టర్లను, పబ్లిక్ ఎనలిస్టులను నియమించి నేరస్తులను ప్రాసిక్యూట్ చేసే అధికారం కేంద్రానికి కలదు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 12 — పంజాబ్-హర్యానాల మధ్య ఉమ్మడి సంబంధాలను అంతం చేయాలని కోరుతూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నివాసగృహం ముందు ఈ నెల 25 వ తారీఖుదీక్షకు పూనుకుంటారు. ఢిల్లీ రాష్ట్రం అకాలీదళ అధ్యక్షులు శ్రీ రాజ్‌పాల్ సింగ్ ఈ సమాచారాన్ని పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

కోఠారి కమిషన్ సిఫారసులకు రాష్ట్ర సదస్సు ఆమోదం

—మేజర్ యూనివర్సిటీలపై భిన్నాభిప్ర

తృతీయ ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలు

సంతృప్తికరంగా నెరవేరినట్టు గణాంకశాఖ సమీక్షలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, డిసెంబర్ 13— నీటి పారుదల, విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు, గనులు, రోడ్డు రవాణా, సోషల్ సర్వీసు పద్దుక్రింద మూడవ ప్రణాళిక వ్యయం లక్ష్యాలు విస్తృతంగా ఫలించినట్టు గణాంకశాఖ వారి సమీక్ష వెల్లడిస్తున్నది.

రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తికి సంబంధించినంతవరకు భౌతిక, ఆర్థిక లక్ష్యాలు విషయంలో తరుగుదల కన్పించింది.

దాదాపు 500 కోట్ల రూపాయల లక్ష్యంలో సుమారు 300 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టబడింది.

26.67 లక్షల టన్నుల ఆహార ధాన్యాల అదనపు ఉత్పత్తి లక్ష్యంలో 20.6 లక్షల టన్నుల మేరకు మాత్రమే సాధించడం జరిగింది.

ఆర్థిక లక్ష్యాలలో తరుగు, ప్రధానంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ట్రెయినింగు సెంటర్, అటవీకట్ల అభివృద్ధి పద్దులకింద కనబడుతున్నది.

నీటి పారుదల, విద్యుచ్ఛక్తి పద్దుక్రింద వ్యయం లక్ష్యాన్ని మించి దాదాపు 200 లక్షల రూపాయలకు అధికమయింది.

హోమియోపతి బోర్డుకు ఎన్నికలు

పశ్చిమగోదావరి సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిడదవోలు, డిసెంబరు 13—హోమియోపతి బోర్డుకు పెంటపే ఎన్నికలు జరిపించవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ మొన్న ఇక్కడి గోకరంకుడు క్షేత్రంలో డాక్టరు వల్లా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన పశ్చిమగోదావరిజిల్లా హోమియోపతి వైద్యుల సంఘం మహాసభలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

సభలో శ్రీయుతులు కె. ఎన్. మూర్తి జి. ఎన్. మూర్తి ఎన్, నాగభూషణం, ఎన్. సూర్యనారాయణరాజు వేరు వేరు అంశాలను గురించి మాట్లాడారు. శ్రీ ఎన్ వి, ఎన్. జోగయ్య అతిథ్యమిచ్చారు.

పోస్టల్ రిక్రియేషన్ క్లబ్బు వార్షికోత్సవం

నిడదవోలు, డిసెంబరు 13— స్థానిక పోస్టల్ రిక్రియేషన్ క్లబ్బు కొమ్మిదవ వార్షికోత్సవం మొన్న గోపవరం మామిడితోటలో శ్రీ కాట్రావులపల్లి వెంకట్రావు అధ్యక్షతన జరిగినది. కార్యదర్శి శ్రీ ఆమీరు భాషా నివేదికను సమర్పించారు. శ్రీ డి. గంగరాజు, శ్రీ వన్నం కాశేశ్వరరావు, శ్రీ తుర్ల పాటి వెంకన్న ఉపన్యసించారు. నూతన సంవత్సరానికి ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ కాట్రావులపల్లి వెంకట్రావు. శ్రీ కె. హనుమంతరావు. ఎక్స్‌అఫిషియో ప్రెసిడెంటు, కార్యదర్శి: శ్రీ ఎ పి. రాజు, శ్రీ కె ఎస్. ఎ. మూర్తి. కోశాధికారి, శ్రీ సత్యనారాయణ లైబ్రేరియన్ శ్రీ ఆమీరు భాషా సహాయ కార్యదర్శి. పత్రికలు: శ్రీయుతులు ఎం. కె. వి. రాజు, శేషాద్రి, కె. డి. ప్రభాకరరావు.

స్మారక సభ

నిడదవోలు, డిసెంబరు 13 — ఇక్కడి కస్తూరిబా మహిళా సమాజంలో మొన్న కీర్తిశేషురాలు దేవిశెట్టి చిట్టెమ్మ స్మారక సభ జరిగినది. డాక్టరు వి. ఎల్. ఎన్. రాజు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు దూరిపాళ్ల సూర్యనారాయణమూర్తి, కొంపెల్ల కాశేశ్వరరావు, షేక్ నజీరూ, సమాజం అధ్యక్షురాలు శ్రీమతి చర్ల నుశీలమ్మ, శ్రీ మతి చిట్టెమ్మ చేసిన దాన ధర్మాలను గురించి చెప్పారు. శ్రీ రంగమూర్తి కూడా మాట్లాడారు.

ఈ సందర్భంగా తుమ్మూరి సువర్చలాదేవి వీణా కచేరి. చిరంజీవి పుమూదేవి భరత నాట్యప్రదర్శనం జరిగాయి. రాత్రి పేదలకు అన్నదానం చేశారు.

కస్తూరిబా మహిళా సమాజానికి శ్రీమతి దాసరి సీతాసుందరమ్మ మూడు వందల రూపాయలు విరాళం ఇచ్చారు. మరి అరవై రూపాయలు ఇస్తానన్నట్టు ప్రకటించారు.

విజయవాడలో న్యూఫ్రెండ్సు ఆర్టుథియేటర్ వార్షికోత్సవం

విజయవాడ, డిసెంబరు 13— న్యూ ఫ్రెండ్స్ ఆర్టుథియేటర్ వార్షికోత్సవం శ్రీ బొట్టా మాణిక్యరావు అధ్యక్షతన ఇక్కడి మొన్న జరిగినది.

ఈ కింది వారు నూతన సంవత్సరానికి కార్యనిర్వాహకవర్గం పద్దులుగా ఎన్నికయారు

అధ్యక్షులు: శ్రీ దొప్పా వెంకటేశ్వరరావు. ఉపాధ్యక్షులు: శ్రీ రామరావు అప్పారావు. కార్యదర్శి: శ్రీ సైల గోవిందరాజులు కోశాధికారి: శ్రీ మాతర్ల జనార్దనరావు. ఆర్గనైజరు: శ్రీ ఒమ్మి రుద్రారావు, పైరెక్టరు: శ్రీ బొట్టా మాణిక్యరావు.

నీటి వనరుల అభివృద్ధికి రెండు లక్షలు

కోట ఉరట్ల సమితి బడ్జెట్టులో కేటాయింపు

కోటఉరట్ల, డిసెంబరు 13— ఇటీవల జరిగిన కోటఉరట్ల పంచాయతీ సమితి వార్షిక సమావేశంలో 1966-67 సంవత్సరపు బడ్జెటు మొత్తం రు. 22,16,400 లను. 1967-68 బడ్జెటు మొత్తం రు. 23,43,830 లను ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈ సంవత్సరంలో ముఖ్యమైన వడ్డుల వ్యవసాయోత్పత్తికి రు. 1,12,000 లు నీటి వనరుల అభివృద్ధికి రెండు లక్షలు, రహదార్ల నిర్మాణానికి రు. 4,40,000 కేటాయించారు.

అనావృష్టి వలన వంటలు రెండు సంవత్సరాలు వరుసగా దెబ్బతినడం చేత సమితి ప్రాంతాన్ని కరవు ప్రాంతంగా ప్రకటించి, శిస్తులపై రెమిషన్ ఇప్పించవలెనని, రైతు నిధుల వసూలు అమలుపరచకూడదని ప్రభుత్వాన్ని కోరారు.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ కె పార్థసారథి ప్రస్తుత ఆహార పరిస్థితుల గురించి వివరించారు.

చతుర్థ ప్రణాళిక కాలంలో తాండవ ప్రాజెక్టు నిర్మాణంతో సమితిలో పరిసాగు కింద భూమి 21 వేల ఎకరాల నుంచి 40 వేల ఎకరాల వరకు పెరగగలదనే ఆశాభావాన్ని సమితి అధ్యక్షులు శ్రీ అంకంరెడ్డి నూకరాజు బడ్జెటును ప్రతిపాదిస్తూ వ్యక్తం చేశారు.

కాళహస్తిలో తాలూకా యువజన రైతు సంఘం స్థాపన

కాళహస్తి, డిసెంబరు 13— మొన్న ఇక్కడి సంస్కృత పాఠశాల శిథిల శ్రీ సమ్మెట మందరరామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో తాలూకా స్థాయిలో యువజన రైతు సంఘాన్ని స్థాపించడానికి నిర్ణయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా శ్రీ పి కృష్ణారెడ్డి. కార్యదర్శిగా శ్రీ టి. వెంచురెడ్డితో ఒక ఆడహాక్ కమిటీని నియమించారు.

ఏలూరులో శ్రీ రాజాజీ జన్మదినోత్సవం

ఏలూరు, డిసెంబరు 13— అఖిల భారత స్వతంత్రపార్టీ వ్యవస్థాపకులు శ్రీ రాజాజీ 89 వ జన్మదినోత్సవాన్ని ఇక్కడి జిల్లా స్వతంత్రపార్టీ కార్యాలయంలో శ్రీ కె. రాజారావు అధ్యక్షతన నిరాడంబరంగా జరిపారు. సభలో శ్రీయుతులు కె. నాగేశ్వరరావు, ఎం. రంగయ్యనాయుడు, పి గోపాలకృష్ణమూర్తి ప్రసంగించారు. జిల్లా స్వతంత్రపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ పెద్దిసేటి బాలకృష్ణ వందన సమర్పణం కావించారు.

దేశోన్నత్యానికి సర్వోదయ వాదుల కృషి

దోహదం కావలెనని ఆంధ్రప్రదేశ్ సమ్మేళనంలో ప్రముఖుల హితవు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) మార్కాపురం, డిసెంబరు 13 — దేశోన్నత్యానికి సర్వోదయ కార్యకర్తల కృషి దోహదకావలెనని మొన్న శ్రీశైలం క్షేత్రంలో ప్రారంభమయిన ఆరవ ఆంధ్రప్రదేశ్ సమ్మేళనంలో ప్రముఖులు హితవుపలికారు.

సమ్మేళనంలో ఖాదీ కార్యకర్తల సమావేశం జరిగినది. ఖాదీ ఉత్పత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలు, స్వయం పరిపాలనలో ఖాదీ ఉత్పత్తి కార్యకర్తలు ఎలా దెబ్బతింటున్నదీ చర్చించారు. 11వ శతాబ్ది సమ్మేళన సభలో ఆంధ్రప్రదేశ్ సర్వోదయ, ఖాదీ గ్రామ పరిశ్రమల సమితి అధ్యక్షులు శ్రీ కె కోదండరామిరెడ్డి దేశ పరిస్థితులను, సర్వోదయ సిద్ధాంతం రూపరేఖలను, భూదాన, గ్రామదాన, సంపత్తి దానాలను, ఖాదీగ్రామ పరిశ్రమలను, శాంతి సేన సర్వోదయ పాత్రలద్వారా నివ్వలకు పెద్దలను అభిమాన ఆప్యాయతల సహాయం వివరించి, ప్రజలు స్వయంపోషకులుగా వుండాలన్నారు.

స్వామి రామానంద తీర్థ సర్వోదయ విశ్వదర్శనాన్ని తెలిపి ప్రస్తుతం దేశం చాలా క్లిష్టంగా వున్నదని, సర్వోదయ కార్యకర్తలు గుర్తెగి సౌహార్దతను పెంపొందించుకొని, దేశ పురోగతికి, ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలకు భంగం కలుగకూడదనీయకూడదన్నారు.

ఖాదీ కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీ అడుదాలం ఉపన్యసిస్తూ సర్వోదయ ఆశయాలు, సిద్ధాంతాలు వ్రత కార్యకర్త అవగతం చేసుకొని దేశంలో తాండవిస్తున్న దారిద్ర్యాన్ని పారద్రోలడానికి కృషిసల్పవలెనన్నారు శ్రీ మేర్కొంటే ఉపన్యసిస్తూ, కార్యకర్తలెలా మెలగవలసినదీ తెలిపారు.

ఈ సమ్మేళన సందర్భంగా సాహిత్య సమ్మేళనం, మిత్ర మండలిల సభలు శ్రీ వి వెంకటరామారావు యాజమాన్యాన, శ్రీ ప్రభాకర్‌జీ అధ్యక్షతన జరిగాయి. శ్రీ కోదండ నారాయణరావు అధ్యక్షత వహించారు.

ప్రభాకర్‌జీ శ్రీ వినోబాభావే ప్రాసిన లేఖను చదివారు. "సత్యాగ్రహి" శ్రీ కోరాడ నరసింహారావు సాంస్కృతిక కార్యక్రమం పెక్కుమంది ప్రేక్షకుల నాకర్షించినది. శ్రీ చుండి జగన్నాథం అధ్యక్షతన జరిగిన ప్రదర్శనల వివరన శ్రీ కోరాడను సన్మానించారు. శ్రీమతి సాధువమ్మ శ్రీ కోరాడ ప్రదర్శనలను కొనియాడి, ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా స్వామి రామానంద తీర్థ అధ్యక్షతన ఖాదీ కార్యకర్తల మహాసభ జరిగినది. ఖాదీ కమిషన్ ఆంధ్ర ప్రదేశ్‌కు డైరెక్టరు శ్రీ కె వైద్యనాథన్ ప్రారంభోపన్యాసం చేశారు. ఖాదీ బోర్డు డైరెక్టరు శ్రీ చందా నారాయణప్ప ప్రసంగిస్తూ ఖాదీ బోర్డు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. శ్రీ శ్రీరామయ్య, సాధు మృత్యుంజయం కూడా ప్రసంగించారు.

సభలో శ్రీమతి సాదవమ్మ, శ్రీ యుతులు డి. వెంకట్రామారావు పన్యారావు, శ్రీ చుండి జగన్నాథం, శ్రీమతి రమాదేవి, శ్రీ త్రివిక్రమరావు, శ్రీ సీమూరిరామకృష్ణయ్య మాట్లాడారు. శ్రీ ప్రభాకర్‌జీ మాట్లాడుతూ గాంధీజీ శతాబ్దిలో ఖాదీ కార్యకర్తలు చేయవలసిన పనులు వివరించి గ్రామీణ కార్యక్రమం ద్వారా గాంధీజీ అదేశించిన గ్రామపునర్నిర్మాణ కార్యక్రమం కొనసాగవలసిన కోరారు.

అంధ్రయూనివర్సిటీ సిబ్బంది పర్సనల్ అలవెన్సు పెంపుదల

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్టణం, డిసెంబర్ 13—ఆంధ్ర యూనివర్సిటీలో పనిచేస్తున్న మినిస్టీరియల్ స్టాఫుకి, నాన్‌టీచింగ్ స్టాఫుకి జీతంలో 15 శాతం పర్సనల్ అలవెన్సును మంజూరు చేస్తూ ఆంధ్ర యూనివర్సిటీ సిండికేట్ నిర్ణయించింది.

సిండికేట్ సమావేశానికి వైస్ ఛాన్సలర్ శ్రీ శ్రీనివాస అయ్యంగార్ అధ్యక్షత వహించారు. సిండికేట్ ఈ నిర్ణయాన్ని విన్న చేసింది.

వివిధ వృత్తులవారి సేవలకు గుర్తింపు

తురి రోటరీ క్లబ్బుచే వెండిషీల్డుల బహూకరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తురి, డిసెంబరు 13— స్థానిక రోటరీ సంస్థ అరవ తేదీన డాక్టరు మల్లాయుడు అధ్యక్షతన శ్రీ తురి రాజారావు ఉన్నత సాధకులలో సమావేశమైంది.

సభను శ్రీ కటూరి వేంకటేశ్వరరావు ప్రారంభిస్తూ రోటరీలో "వృత్తిసేవ" ముఖ్యభాగమన్నారు. వివిధ వృత్తుల ద్వారా ప్రజలమధ్య తారతమ్యం తగ్గించడం, వారికి దగ్గర పరిచయం ఏర్పరచడం, అందరి వృత్తులను గౌరవించడం ముఖ్యమన్నారు.

వృత్తి సేవద్వారా ప్రజల సమ్మతిని పొందుతున్న స్టేట్‌బ్యాంకి, ఆంధ్ర బ్యాంకి, తపాలతంతి, పోస్టు, రైల్వేలకు విడివిడిగా వెండి షీల్డులను అధ్యక్షులు బహూకరించారు.

రైల్వే ఇంజనీరు శ్రీ పొందరపాండ్యం వివిధ వృత్తుల విశిష్టతను గురించి చక్కగా మాట్లాడారు.

శ్రీ గుంటూరు శ్రీరామకృష్ణ ఆశ్రమదాసులతో సమావేశం ముగిసింది.

కృష్ణాజిల్లా హోమియోపతి వైద్యుల సమావేశం

విజయవాడ, డిసెంబరు 13 — కృష్ణాజిల్లా హోమియోపతి వైద్య సంఘం వార్షిక సమావేశం మొన్న సాయంత్రం శ్రీ మంత్రవాది వెంకటసుబ్బయ్య అధ్యక్షతన జరిగింది.

డాక్టర్ పి. వి. సుబ్బయ్య చౌదరి విదేశాలలో హోమియో వైద్య ప్రాశస్త్యతను గురించి ప్రసంగించారు.

నూతన సంవత్సరానికి ఈ కింది కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: డాక్టర్ మంత్రవాది వెంకట సుబ్బయ్య. ఉపాధ్యక్షులు: శ్రీ వందిపాటి హనుమంత సీతాపతిరావు, శ్రీ జి సుబ్బారావు ప్రధాన కార్యదర్శి: శ్రీ పి. ఆర్. ఏహెచ్ సూర్యప్రకాశరావు. సహాయకార్యదర్శులు: శ్రీ వందిపాటి చక్రధరరావు, శ్రీ కె. ఎస్. ఆర్. శర్మ. కోశాధ్యక్షులు: శ్రీ పి. ఆర్. ఏహెచ్. సూర్యప్రకాశరావు, శ్రీ పైలేపల్లి సత్యనారాయణ.

విజయవాడలో ధన్వంతరి జయంతి

విజయవాడ, డిసెంబరు 13 — నవరత్న శేవ ఇక్కడి డాక్టరు కంచర్లపల్లి కృష్ణపర్వతరావు ఆధ్వర్యంలో శ్రీ పేరూరి శంకరరావు అధ్యక్షతన జరిగినది. సభలో శ్రీయుతులు కంచర్లపల్లి హనుమంతరావు, పల్లూరి సుబ్బారావు, ముదిగొండ గోపాలరావు, పల్లెల కొటేశ్వరరావు చక్రవర్తి, దూపగుంట రాధాకృష్ణమూర్తి, ఎస్. పి. ఎస్. వేదాంతరాధాకృష్ణ, కండవల్లి కృష్ణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

ఎనిమిదవ శేవిన శ్రీ కృష్ణ పర్వతరావు అనువత్తిలో డాక్టరు వంటూరు హనుమంతరావు అధ్యక్షతన ఇటీవల కీర్తిశేషులయిన కీ. టి. పి. రామానుజస్వామి స్మారక సభ జరిగినది. శ్రీయుతులు మల్లెల కోటేశ్వరరావు చక్రవర్తి గూడూరి సమ్మిరాయప్ప, పసుపులేటి కృష్ణమూర్తి చిల్లరిగె వెంకటలక్ష్మి నృసింహారావు, బంధాల వేంకటవర్ధయ్య, శ్రీ దూపగుంట రాధాకృష్ణమూర్తి ఆట్టాడుతూ శ్రీ రామానుజస్వామి ఆయుర్వేద వైద్య పొందితీర్థులను అభినందించారు.

కుటుంబ నియంత్రణతో ఆహారసమస్య

పరిష్కరిస్తాలని నెల్లూరులో కలెక్టర్ సూచన

నెల్లూరు, డిసెంబరు 13 — ప్రస్తుతం జరుగుతున్న జనాభా వృద్ధిలో వున్నకొని, ప్రతి వారు కుటుంబనియంత్రణ పద్ధతులను అనుసరించి జనాభా పెరుగుదలను అరికట్టి ఆహారసమస్యను సమర్థంగా పుంజేట్టు చేయాలని నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. కె. ముత్తీశ్వరరావు ఇటీవల ఇక్కడ అన్నారు. ఆయన ఇటీవల ఇక్కడ మునిసిపల్ ఆఫీసులో జరిగిన కుటుంబనియంత్రణ సప్తాహంలో ప్రసంగించారు.

కుటుంబ నియంత్రణ ఉద్దేశాలను గురించి శ్రీ నారాయణరెడ్డి వివరించారు.

కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యాన్ని గురించి డాక్టరు పి. సావిత్రి, శ్రీమతి దమయంతి వివరించారు.

పురపాలక సంఘం ఆరోగ్యశాఖాధికారి శ్రీ గొరిశంకర్ వందన సమర్పణం గావించారు.

"కుటుంబ నియంత్రణకై సహకరించాలి"

మచిలీపట్నంలో కలెక్టరు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మచిలీపట్నం, డిసెంబర్ 13—ఇక్కడి రెండు వారాలపాటు జరిగే కుటుంబ నియంత్రణ సప్తాహానికి కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ జయకర్ పి, జాన్సన్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. జనాభా పెరుగుదలవల్ల సమస్యలు వస్తున్న సమస్యలు వివరించి, అప్పిపాయిలో అ పెరుగుదలను అరికట్టవలసినదిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ రెండువారాలలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని గురించి జిల్లా కుటుంబ నియంత్రణ అధికారి శ్రీ జి. వెంకటేశ్వరరావు వివరించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున ఈ కార్యక్రమాలకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరరావు సహకరించారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ ఎస్ పోరస్వామిరెడ్డి అమాయకులయిన పట్టణ కార్మిక ప్రజలకు కుటుంబ నియంత్రణ ఎడల సమ్మకం కలిగించే విధంగా సినిమా ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

పురపాలక సంఘం పని జిల్లా కేంద్రం కద్దన జరిగిన కుటుంబనియంత్రణ ప్రదర్శనకు శ్రీమతి కె థెరిన్‌జాన్సన్ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ కె. జి. పి. దేశపాండే వందన సమర్పణ గావించారు.

చిన్నాయపాలెంలో కుటుంబ నియంత్రణ శిబిరం

పెద్దాపురం, డిసెంబరు 13—కుటుంబ నియంత్రణ పక్షోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని ఇటీవల అన్నవరం పంచాయతీ సమితికి చెందిన కె. ఇ. చిన్నాయపాలెంలో ఆ గ్రామం సర్పంచ్ శ్రీ లాల అప్పలనాయుడు అధ్యక్షతన సభ జరిగినది. సమితి కుటుంబనియంత్రణ విస్తరణాధికారి శ్రీ రొక్కం కాదాను, సమితి విద్యావిస్తరణాధికారి శ్రీ కొమ్ము మాదవరావు, సాంఘిక సంక్షేమ విస్తరణాధికారి శ్రీ ఎం. ఎస్. ఇస్మాయిల్ ఉపన్యసించారు. పలువురు కుటుంబ నియంత్రణ ఆవశ్యకతను పూర్తిగా గుర్తించవలసినదిగా కోరారు.

ఈ సందర్భంగా కొంకంగి, శృంగవృక్షంలో కూడా సభలు జరిగాయి.

కుటుంబ నియంత్రణ

గూడూరులో కంచి కామకోటి పీఠాధిపతి విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, డిసెంబరు 13— "కుటుంబ నియంత్రణ ప్రచారానికి ప్రభుత్వం ఎంతో అడ్డుపెడుతున్నది. దీనివల్లనే రాను రాను హిందువుల సంఖ్య క్షీణించే అవకాశాలున్నాయి. ఇక్కడ నివసిస్తున్న మహమ్మదీయులకు ద్వితీయ వివాహ నిషేధం మొదలయిన బాధలేవీ లేవు. ఉత్తరాది నుండి హిందువులలో క్రైస్తవ మత ప్రచారం పెరగడంచే క్రైస్తవులయ్యేవారు కొందరున్నారు. మన పరిస్థితులు ఈ విధంగా అగమ్యగోచరంగా ఉన్నాయి" అని కొమ్మిరవ కేరళ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీస్వామి ఇక్కడ సభలో సమర్పించారు.

జగద్గురు శంకరాచార్యతో పాటు శ్రీ జయేంద్ర సరస్వతీస్వామి కూడా ఎనిమిదవ శేవిన ఇక్కడకు వచ్చారు. పెక్కుమంది భక్తులు స్వాములకు పాదాలు పట్టి, విశేష సమర్పించారు. సభ పూలు స్వీయ సంతకాలు చేశారు.

"గావకోలు" శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మి ఇటీవల కొమలో కొనగోలు చేసిన 71 వజ్రాలను జయేంద్ర సరస్వతి స్వామీజీకి కానుకగా "కల్కి" పత్రికాధిపతి శ్రీ చక్రపాణి అందించారు. శ్రీమతి సుబ్బులక్ష్మి ఇచ్చిన వజ్రాలు సమితిలో స్వామీజీ గీతాన్ని గానంచేశారు.

రేపల్లె, తెనాలిప్రాంతాలలో రెండవ పంటకు నీరు

51 వేల ఎకరాలకు సప్లయికి ఏర్పాట్లు

ఇటీవల కురిసిన కాల అవస్థాలకు ఇరవై వేల ఎకరాలలో పంట దెబ్బతిన్నట్టు కలెక్టర్ ప్రకటన

తె. వి. డిసెంబరు 13—

రేపల్లె తాలూకాలోని 41 వేల ఎకరాలకు తెనాలి తాలూకాలోని పదివేల ఎకరాలకు రెండవ పంటకై నీరు సప్లయి చేయబడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ విషయాన్ని ఇక్కడ పత్రికా విలేకరులతో కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం మాట్లాడుతూ పేర్కొన్నారు. అంతకుముందు ఆయన ఆర్. డి. ఓ. శ్రీ కె. వరదహస్తం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ పి. అప్పయ్యలతో తెనాలి, రేపల్లె తాలూకాలను సందర్శించారు.

ఇటీవల ఎడతెరపిలేకుండా కురిసిన వర్షాల వల్ల తెనాలి, తాలూకాలో పది వేల ఎకరాలు, రేపల్లె తాలూకాలో ఇరవయి వేల ఎకరాలలో రాళ్ళం వంటకు వివిధ నష్టం జరిగిందని ఇటీవల అయా ప్రాంతాలలో పర్యటించిన గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం పత్రికా విలేకరులతో పేర్కొన్నారు.

రేపల్లె తాలూకాలో 45 గ్రామాలు తెనాలి తాలూకాలో 48 గ్రామాలు ఈ వర్షాలవల్ల అమితంగా నష్టపోయాయని ఈప్రాంతాలలో ఎకరానికి ఒకటి నుంచి అయిదు బస్తాల వరకు నష్టం వుంటుందని అంచనా వేశారు.

ఎకరానికి పది నుంచి పదిహేను రూపాయల విరాళాలను ప్రజలనుంచి వసూలు చేస్తామని, ముఖ్యమయిన ప్రయోజనకర పథకాలను తయారుచేయవలసినదిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును కలెక్టర్ కోరారు.

రేపల్లె తాలూకాలో 41 వేల ఎకరాలకు, తెనాలి తాలూకాలో 10 వేల ఎకరాలకు రెండవ పంటకై నీరు విడుదల చేయడం జరుగుతుందని అయన పేర్కొన్నారు.

శ్రీరామ మహోత్సవం

అయోధ్య, డిసెంబరు 13—శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామి ఇక్కడ అమ్మకి మందిరంలో వాతుర్మాస దీక్ష జరుపుతూ శ్రీరామ మహోత్సవం కూడా జరిపారు.

సీతమ్మ మందిరమూర్తి నిర్మించిన 31 వ శ్రీరామ మహోత్సవ స్థంభాన్ని ఉత్తర ప్రదేశ్ విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ కాంతి ప్రసన్న శర్మజీ ఆవిష్కరించారు.

ఇటీవల అయా ప్రాంతాలలో పర్యటించిన గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం పత్రికా విలేకరులతో పేర్కొన్నారు.

రేపల్లె తాలూకాలో 45 గ్రామాలు తెనాలి తాలూకాలో 48 గ్రామాలు ఈ వర్షాలవల్ల అమితంగా నష్టపోయాయని ఈప్రాంతాలలో ఎకరానికి ఒకటి నుంచి అయిదు బస్తాల వరకు నష్టం వుంటుందని అంచనా వేశారు.

ఎకరానికి పది నుంచి పదిహేను రూపాయల విరాళాలను ప్రజలనుంచి వసూలు చేస్తామని, ముఖ్యమయిన ప్రయోజనకర పథకాలను తయారుచేయవలసినదిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును కలెక్టర్ కోరారు.

రేపల్లె తాలూకాలో 41 వేల ఎకరాలకు, తెనాలి తాలూకాలో 10 వేల ఎకరాలకు రెండవ పంటకై నీరు విడుదల చేయడం జరుగుతుందని అయన పేర్కొన్నారు.

కోటనందూరులో నూటికి నూరుపాళ్లు పన్నుల వసూళ్లు

పెద్దాపురం, డిసెంబరు 13—జిల్లాపరిషత్ సమితి కోటనందూరు పంచాయతీ 1966-67 సంవత్సరానికి చెందిన అన్ని రకాల పన్నులను గత సెప్టెంబరు 30వ తేదీనాటికి నూటికి నూరు పాళ్లు వసూలు చేసినట్లు పంచాయతీ విస్తరణాధికారి శ్రీ పి. బి. సి. కృష్ణంరాజు తెలియజేశారు. గత అయిదు సంవత్సరాలుగా ఈ పంచాయతీ నూటికి నూరుపాళ్ళు పన్నుల వసూలు చేయడమేగాక, సమితి స్థాయిలో ఒకసారి "ఉత్తమ పంచాయతీ"గా కూడా ఎన్నికయింది.

ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన కోటనందూరు సర్పంచ్ శ్రీ దంతులూరి వెంకట జగన్నాథరాజు, ఆయనకు పూర్తి సహకారాన్ని అందించిన గ్రామస్థులను అధికారులు అభినందించారు.

గడియారం రు. 6/- లు మాత్రమే

మా హెచ్ యస్ స్విస్ స్కీమ్ క్రింద, 18 జ్యూవెల్స్, అయిదు సంవత్సరాల గ్యారంటీగల రిస్ట్ వాచ్‌ను మీరు రు. 6/- లతో పొందవచ్చు. పోస్టేజి రు. 1-25 పై. అదనం.

మా హనీమూన్ సెంటు ప్రచారానికి ఈ స్కీము ప్రారంభించబడినది. వచ్చువరల సొమ్ము వాపసు చేయబడుతుంది.

London Trading Agency,
Watch Suppliers (A.J.V.)
P.B.No. 88 Jullundur City.

ఆకాశవాణి

గురువారం, డిసెంబర్ 15

విజయవాడ

367.1 మీ (349 కిలో సైకిళ్లు)

ఉ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.15 సూక్తిముక్తావళి, 6.50 బజారు రేటులు, 6.55 విరామ సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 మాతృశ్రీ పద్మజారావు, 7.45 సంగీత శిక్షణ, 8.30 అల్లూరి వెంకయ్య: నాదస్వరం మ 11.45 మాధ్యమిక పాఠశాలలకు, 12.30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే), 1.00 మంత్రి పద్మజారావు, 1.50 తెలుగులో వార్తలు, సా 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 గ్రామలక్ష్మి, బాలవిహార్ (హైదరాబాద్ నుంచి రిలే), 6.05 కావ్యఖండం, 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, 6.30 వంటవీమణులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 దీక్ష, 7.30 దశరంగం, 7.45 రాగం, తానం, పల్లవి (హైదరాబాద్ నుంచి రిలే), 8.30 రేడియో మ్యూజికల్, 8.00 చిత్రతరంగిణి, 9.30 విశ్వమంగీతం, 10.00 అల్లూరి వెంకయ్య నాదస్వరం 10.35 జన గణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

495.4 మీ (749 కిలో సైకిళ్లు)

ఉ 3.30 వందేమాతరం, మంగళధ్వని 4.10 భక్తిరంజని (విజయవాడ నుంచి రిలే), 6.45 సూక్తిముక్తావళి, 6.50 వాద్యగోష్ఠి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 విజయవాడ వలె, 7.45 సుగంధసంగీత్ 8.30 విజయవాడవలె, మ 11.45 ఉన్నత పాఠశాలలకు (విజయవాడ నుంచి రిలే) 12.30 కార్మికుల కార్యక్రమం, 1.40 చిత్రగళి పే, 1.50 తెలుగులో వార్తలు, 2.00 సుగం సంగీత్, 2.40 రఫీఆల్ బాయ్ సా 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 గ్రామలక్ష్మి 6.50 బాలవిహార్, 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం, 6.30 వ్యాపారాయిక విషయాలు. 7.00 తెలుగులో వార్తలు, 7.15 దీక్ష (విజయవాడ నుంచి రిలే), 7.30 దశరంగం (విజయవాడ నుంచి రిలే), 7.45 రాగం, తానం, పల్లవి 8.30 రేడియో మ్యూజికల్ (ఢిల్లీ నుంచి రిలే). 8.40 "శాంతిపథం" 10.00 భారత నౌకాదళ దినోత్సవంపై రూపకం. 10.40 వాతావరణ సూచన, జనగణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

89.42 మీ (3355 కిలో సైకిళ్లు)

ఉ 6.00 హైదరాబాద్ ఎ వలె, మ 1.45 హైదరాబాద్ ఎ వలె, 12.30 హైదరాబాద్ ఎ వలె, 1.00 వి. ఆర్. దవనం సా 5.30 హైదరాబాద్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ ఎ వలె, 8.20 విరామసంగీతం (ఢిల్లీ నుంచి రిలే), 10.40 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్త

అధికారానికివస్తే వ్యక్తి స్వాతంత్ర్యం, హక్కులు పునరుద్ధరించగలరట

—స్వతంత్రపార్టీ సంయుక్త కార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 13—

వచ్చే ఎన్నికలలో స్వతంత్రపార్టీ అధికారానికి వస్తే వ్యక్తి హక్కులను, స్వాతంత్ర్యాలను పునరుద్ధరించగలదని పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్. దండేకర్ నేడు పార్టీ ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను నాలుగవ జాతీయ సమావేశంలో ప్రవేశపెడుతూ ప్రకటించారు.

కాంగ్రెసు ప్రభుత్వం దేశాన్ని అధోగతికి తెచ్చినదని, ప్రాథమిక హక్కులను హరించివేసినదని శ్రీ దండేకర్ విమర్శించారు. ఆటువంటి అతిక్రమణలను నివారించే విధంగా రాజ్యాంగాన్ని సవరించడానికి కాంగ్రెసు ప్రయత్నించిందని అన్నారు. ప్రజలపై నివారితంగా పన్నుల విధింపడం, ఆర్థిక వనరులను దుర్వినియోగం చేయడంవల్ల దేశంలో పౌరులకి పనిచేయాలంటే తగిన ప్రోత్సాహం లేకుండా పోయినదని శ్రీ దండేకర్ అన్నారు.

ఇండియా అవలంబిస్తున్న అంతర్జాతీయ విధానం చాలా అవవ్యంగా వున్నదని, లోపభూయిష్ఠమైనదని, అందువల్లనే ప్రపంచంలోని ఏ దేశం కూడా ఇండియా చెప్పేదానిని గమనించుకోవడంలేదని, తుదకు చీనా అధమస్థితికి దిగజారినదని అన్నారు.

1962వ సంవత్సరంలో చైనా దురాక్రమణ జరిపిన సమయం నుంచి మన ప్రభుత్వం అవలంబిస్తున్న అంతర్జాతీయ విధానం మన్యాదాంతంగా దిగజారి పోయినదని, ఇండియాకు నష్టకరమైన అంతర్జాతీయ విధానం లేకపోవడమే ఇందుకు కారణమని అన్నారు.

పార్టీ ఎన్నికల ప్రణాళిక ముసాయిదా స్వరూపం

వచ్చే ఎన్నికలలో గెలుపొంది, అధికారం కోసం వచ్చే పక్షంలో దేశానికి ప్రభుత్వ జోక్యం లేనట్టి, కష్టసహిష్ణుమైన, పదార్థవంతమైన సుపరిపాలన నివ్వగలదని పార్టీ ఎన్నికల ప్రణాళిక ముసాయిదా ఓటర్లకు హామీ ఇస్తుందని.

పారిశ్రామిక రంగంలోను, వ్యవసాయ రంగంలోను అధికోత్పత్తిని సాధించడం ద్వారా ధరలపెరుగుదల నరికట్టగలమని, పన్నుల భారాన్ని తగ్గించగలమని, భూమి శిస్తు రద్దు చేయగలమని స్వతంత్ర పార్టీ ప్రకటించింది. ప్రభుత్వ వ్యయాన్ని సాధ్యమైనంతగా తగ్గించి ప్రజలకు ఇహలోక సౌకర్యాలు కలగజేయగలమని వాగ్దానం చేసింది.

సామాన్య ప్రజలకు తినడానికి తగినంతగా ఆహారం, ధరించడానికి వీలు, ధరించడానికి వస్త్రాలు, వుండడానికి గృహాలు ఏర్పాటు చేయడానికి స్వతంత్ర పార్టీ కృషి చేయగలదని, అందుకు లాభదాయకంగా వుండే పరిశ్రమలను సమకూర్చడం ద్వారాను, వ్యవసాయానికి అవసరాలను కలగజేయడం ద్వారా ప్రయత్నించగలదని ఎన్నికల ప్రణాళిక ముసాయిదాలో పేర్కొనబడింది.

వ్యవసాయం దేశానికి మూలాధారమని, దేశ ఉజ్జ్వల భవిష్యత్తు వ్యవసాయంపైననే ఆధారపడివున్నదని. కావున వ్యవసాయాభివృద్ధికి పార్టీ ఇహలోక ప్రాముఖ్యతనుగలదని పేర్కొనబడింది. రైతులకు తమ కష్టానికి తగిన ప్రతిఫలాన్ని ముట్టజెప్పగలమని కూడా స్వతంత్ర పార్టీ వాగ్దానం చేస్తున్నది,

ఋణసౌకర్యం, ఇన్పుట్స్ సౌకర్యాలు, ఎత్తునీరు, ఎరువులు, విద్యుచ్ఛక్తి మున్నగునవి అధికోత్పత్తి సాధనకు సమకూర్చబడగలవనికూడా వివరించింది.

స్మాల్—కోటా— లైసెన్సు రాజ్యాన్ని తత్తాదివత్యాన్ని తొలగించగలమని పార్టీ హామీ ఇస్తున్నది

ప్లానింగ్ కమిషన్ను, దత్తుర్ప ప్రణాళికను కూడా రద్దు చేయగలమని పార్టీ పేర్కొన్నది

తీర్మానాలు

గోవధ నిషేధానికి పూర్తి పద్ధతులు స్వతంత్ర పార్టీ విన్న జరిగిన నాలుగవ వార్షిక సదస్సులో తీర్మానించింది.

దేశవ్యాప్తంగా ప్రజలలో చెలరేగిన ఈ ఉద్యమాన్ని స్వతంత్రపార్టీ గౌరవించగలదని, పశు సంరక్షణకు మద్దతునిచ్చే విధానానికి పాటు పడగలదని తీర్మానంలో పేర్కొన్నది.

దేశంలోని వివిధ ప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితులవల్ల ప్రజలు పెక్కు దురవస్థలు పాలవుతున్నందుకు విచారాన్ని వ్యక్తంచేస్తూ పేరొక తీర్మానాన్ని ఆమోదించారు. తమకు తోచిన సహాయాన్ని అందించి దుర్భిక్ష ప్రాంతాల ప్రజలకు తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

ఆహార రవాణాపై మండల నిర్బంధాలను రద్దు చేయడానికి ప్రభుత్వం విచారించవలసినదని, ప్రజలు పెక్కు కష్టనష్టాలకు గురి అవుతున్నారు. దీనికంటా ప్రభుత్వానికి దాన్యరూపగా ఆరోపిస్తూ పేరొక తీర్మానం చేశారు.

ఖమ్మంజిల్లాలో 80 మంది కమ్యూనిస్టుల రాజీనామాలు

కాంగ్రెసు సభ్యత్వానికి దరఖాస్తు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 13— ఖమ్మం జిల్లాలో మోటుమర్రి మండలానికి చెందిన శ్రీమతి ఎన్. వెంకమ్మ, ఉపాధ్యక్షురాలు శ్రీ కె. వీరభద్రయ్యతో సహా 80 మంది కమ్యూనిస్టుపార్టీ సభ్యులు తమ పార్టీ సభ్యత్వాలకు రాజీనామా చేసి, కాంగ్రెసు సభ్యత్వానికి దరఖాస్తు చేసినట్లు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయం వారు ఇటీవల ఒక ప్రకటనలో తెలియజేశారు.

విజయవాడ, డిసెంబరు 13— ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం కార్యనిర్వాహక సమితి సమావేశం 18వ తేదీ రాత్రి ఎనిమిది గంటలకు హైదరాబాద్ గాంధీ స్మారక నిధి కార్యాలయంలో జరుగుతుందని కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల సమాఖ్య ప్రత్యేక సమావేశం

డిసెంబర్ 18న హైదరాబాద్‌లో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 13— అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల సమాఖ్య జాతీయ కార్యదర్శి వర్గ ప్రత్యేక సమావేశం ఈ నెల 18 వ తేదీన హైదరాబాద్‌లో జరుగుతుంది.

ఉద్యోగుల సమస్యలపై అరెస్టు వారెంట్ల జారీచేస్తూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సృష్టించిన అరిష్ట పరిస్థితిని గురించి సమావేశం చర్చిస్తుంది

సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. రాములు ఈ విషయాన్ని వెల్లడించారు

ఇతర రాష్ట్రాలలో నెలకొనివున్న పరిస్థితిని గురించి కూడా ప్రత్యేక సమావేశం చర్చించి, ఈ పరిస్థితులను ఎదుర్కొనడానికి ప్రణాళికను రూపొందిస్తుంది.

జానకంపేట పారిశ్రామిక వాటిక

అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్టు నిజామాబాద్ పారిశ్రామికుల సమావేశంలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నిజామాబాద్, డిసెంబర్ 13— నిజామాబాద్ పారిశ్రామిక వేత్తలు, జిల్లా పరిషత్తు రెండవ స్థాయీ సంఘం సభ్యుల సమావేశం పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. అన్. రాజారెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగింది.

పరిశ్రమల, వాణిజ్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సమావేశంలో మాట్లాడుతూ, జానకంపేట పారిశ్రామిక వాటిక అన్ని సౌకర్యాలతో యూనిట్లు ఏర్పాటుకు సిద్ధంగా వున్నదని తెలియజేశారు.

పరిశ్రమల జాయింట్ డైరెక్టర్ ధర్మారెడ్డి పారిశ్రామికులతో మాట్లాడుతూ, యంత్రాలు, ముడి పదార్థాల సంపాదించడంలో గల ఇబ్బందులను గురించి చర్చించారు.

వచ్చే జనవరి లోగానే అన్ని యూనిట్లు ప్రారంభించవలసిన అవసరాన్ని ఆయన వివరించారు.

శ్రీ ఎం. ఎస్. వీరభద్రరావు మాట్లాడుతూ పరిశ్రమలను వెంటనే ప్రారంభించాలని పారిశ్రామిక వేత్తలను కోరారు.

జిల్లా పరిషత్తు క్రిమికీటక సంహారక మందులను, పశువుల ఆహార పదార్థాలను ఉత్పత్తి చేసే కృషిని చేపట్టిందని శ్రీ రాజారెడ్డి తెలియజేశారు.

బాలకుల ట్రాఫిక్ నిబంధనలలో శిక్షణ

హైదరాబాద్‌లో కేంద్రానికి ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 13— పబ్లిక్ గార్డెన్స్‌లో బాలల ట్రాఫిక్ రైలు బింగ్ పార్కుకు ఏ రజ్జు, డి. శాఖ మంత్రి శ్రీ టి. వి. రామారావు విన్న సాయంత్రం కంటు స్థాపనచేశారు.

దీనితో రాకపోకల భద్రత దళం ఉద్దేశించిన రెండు లక్ష్యాలలో ఒకటి నెరవేరుతుందని భద్రతాదళం అధ్యక్షులు శ్రీ వి. వి. రాజు పత్రకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు. రాకపోకలు రోడ్డు నిబంధనలను అవగాహన చేసుకొనడానికి ఈ పార్కు ఉద్దేశింపబడినట్టు ఆయన చెప్పారు.

రాకపోకలవంటి సమస్యలను అనధికారులు చేపట్టే అభిప్రాయాన్ని మంత్రి శ్రీ రామారావు ఖండించారు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా తగు సహాయం చేస్తుందని ఆయన అన్నారు.

పిల్లలకు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్న "కేర్" వంటి ప్రవంచ సంస్థలు ఇంకా సహాయం ఇవ్వగలదేమో చూడవలసినదిగా ఆయన అధ్యక్షులకి సూచించారు

మంత్రి నరసింహారావు పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, డిసెంబర్ 13— న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు డిసెంబర్ 15 తేదీన విజయవాడ బయలుదేరి వెళతారు. మరునాడు నరసాపురం వెళతారు, 17 వ తేదీన అమలాపురం. మరునాడు రాజోలు పర్యటించి 19 వ తేదీకి హైదరాబాద్ తిరిగి వస్తారు.

విశాఖపట్నంలో గవర్నర్ ఇంటర్వ్యూలు

విశాఖపట్నం, డిసెంబరు 13—గవర్నర్ పట్టం భానుప్రకాశ్ విశాఖపట్నం పర్యటన సందర్భంలో జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ రాజాసాహెబ్ నీలకంఠరాజు మునిసిపల్ చైర్మన్ శ్రీ టి. ఎస్. ఎన్. రాజు, శ్రీయుతులు వై. గురుపెద్ది, మోహన్‌సింగ్, ఎన్. దక్షిణామూర్తి, జి. వి. లక్ష్మణరావు ముగ్గురు వారికి ఇంటర్వ్యూ ఇచ్చారు.

ఢిల్లీ నగరంలోని వివిధ భాగాలలో గోవధ నిషేధ ప్రదర్శనలు 172 మందిని పోలీసులు నేడు అరెస్టుచేశారు.

క్రీడాభిరామం

ఆసియా ఆటల పోటీలు:

హాకీలో సిలోన్‌పై ఇండియా విజయం

—స్వర్ణపతకాలలో జపాన్ పైచేయి

బాంకాక్ డిసెంబర్ 13—

ఆసియా ఆటల పోటీలలో విన్న ఇండియాకు చెందిన జోగీందర్ సింగ్ షాట్‌పుట్‌లో బంగారు పతకం గెలుపొందాడు. 200 మీటర్ల పరుగులో అజీత్‌సింగ్ రజత పతకం పొందినాడు.

నేడు జరిగిన గ్రూప్ "బి" హాకీ పోటీలో ఇండియా సింహళం జట్టును 5-0 తో ఓడించింది.

షాట్‌పుట్ పోటీలో జపాన్‌కు రజత పతకం, ఇరాన్‌కు కాంస్యపతకం దక్కాయి 200 మీటర్ల పరుగులో మలేసియాకు బంగారు పతకం, కాంస్య పతకం వచ్చాయి.

ట్రిపుల్ జంప్‌లో ఇండియాకు చెందిన లాబ్‌సింగ్‌కు కాంస్య పతకం వచ్చింది.

ట్రిపుల్ జంప్‌లో జపాన్‌కు స్వర్ణపతకం, రజతపతకం లభించాయి.

జోగీందర్‌సింగ్ షాట్ పుట్ 16 22 మీటర్లు (53 అడుగుల 2½ అంగుళాలు) విసిరాడు. పాత రికార్డ్ కంటె ఇది 1½ అడుగుల ఎక్కువ.

110 మీటర్ల హర్డ్ల్స్‌లో పాకిస్తాన్‌కు స్వర్ణ పతకం దక్కింది. పాకిస్తాన్ గెలుపొందిన ప్రథమ స్వర్ణపతక మిదే. టి. రజక్ 14.4 సెకండ్లలో 110 మీటర్ల హర్డిల్స్ పూర్తిచేశాడు.

జపాన్ రెండవ స్థానంలోను, మలేసియా తృతీయ స్థానంలోను గెలుపొందాయి.

శ్రీలంగ్‌జంప్ పోటీలో ఇండియాకు చెందిన క్రిస్టిన్ పోరేజ్ కాంస్య పతకం గెలుపొందినట్టు ప్రకటించారు. ఈ పోటీ శనివారం జరగగా ఫలితాన్ని విన్న ప్రకటించారు. తైవాన్‌కు స్వర్ణపతకం, జపాన్‌కు రజితపతకం దక్కాయి.

ఫుట్‌బాల్ పోటీలో ఇండియా ముందంజ

రెండవ గ్రూప్స్ పోటీలో ఇండియా మలేసియాపై 2.1 తో గెలుపొందగలదనే ఆశాభావం జనించింది.

12వ నిమిషంలో మలేసియా మొదటిగోల్ చేసింది. ఇండియాజట్టు పట్టుదలతో పోరాడి మొదటి హాఫ్ తర్వాత ఎనిమిది నిమిషాలకు ఒక గోల్ చేసింది.

తొమ్మిదవ నిమిషంలో జక్సాయిల్ సింగ్ పెనాల్టీ గోల్‌తో ఇండియాకు విజయం దక్కింది

నేడు ఇండియా ఇరాన్‌తో ఆడవలసివుంది

వాలీబాల్ పోటీ

ఇండియా గ్రూప్ "ఎ" వాలీబాల్ పోటీలో థాయిలాండ్‌పై 15-4, 15-5, 15-13 తో గెలుపొందింది.

మొత్తంమీద విన్న ఆటలు ముగిసేసరికి ఇండియాకు మూడు స్వర్ణపతకాలు, ఒక రజితపతకం, మూడు కాంస్యపతకాలు లభించాయి.

విన్న ఇండియా కన్న మలేసియా ఒక కాంస్య పతకం అధికంగా సాధించి ద్వితీయ స్థానానికి చేరుకొన్నది, జపాన్ ప్రథమ స్థానం. ఇండియా తృతీయ స్థానంలో వున్నది.

బొంబాయి టెస్ట్:

ఇండియా జట్టుచే అయిదు వికెట్లకు 220 పరుగులు

బోర్డే సెంచరీ

బొంబాయి, డిసెంబరు 13— ఇండియా వెస్ట్ ఇండీస్ జట్టుల మధ్య ఇక్కడ జరుగుతున్న మొదటి టెస్ట్ పోటీలో ఇండియాజట్టు 5 వికెట్లకు 220 పరుగులు చేసింది.

బోర్డే సెంచరీ చేశారు.

ఇండియా టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించింది. పద్దోగాయి, జయసింహాల మొదట బ్యాటింగ్ ప్రారంభించారు.

పద్దోగాయి ఆరు పరుగులుచేసి హాల్ బౌలింగ్ బంతికి అవుటయ్యాడు. జయసింహ కూడా నాలుగు పరుగులకే అవుటయ్యాడు. బేగ్ ఒక్కపరుగూ చేయకుండానే అవుటయ్యాడు.

భోజన విరామ సమయానికి ఇండియా మూడు వికెట్లనష్టానికి 67 పరుగులుమాత్రమే చేయగలిగింది. నవాడీ 35 పరుగులతోను, బోర్డే 20 పరుగులతోను ఆడుతున్నారు.

భోజన విరామం తర్వాత నవాడీ హాఫ్ సెంచరీ పరిపూర్తికి అవుటయ్యాడు. మొత్తం నవాడీ 44 పరుగులు చేశాడు.

టీ విరామ సమయానికి ఇండియా జట్టు అయిదు వికెట్లకు 175 పరుగులు చేసింది. బోర్డే 91 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నాడు.

ఇండియా జట్టు: నవాడీ (కెప్టెన్), సుందరమ్, బోర్డే, పద్దోగాయి, పడేకర్, తుంబి, జయసింహ, వడకర్ణి, అబ్బాస్ అలీబేగ్, దంత్రశేఖర్, వెంకటరాఘవన్, 12వ ఆటగాడు మూర్తి.

ఆసియా క్రీడల ఫలితాలు

బాంకాక్, డిసెంబర్ 13 అయిదవ ఆసియా ఆటలపోటీలలో వివిధ దేశాలు గెలుపొందిన స్వర్ణ, రజత, కాంస్య పతకాల వివరాలు:

	స్వర్ణ	రజత	కాంస్య
జపాన్	13	12	4
ఇండియా	3	1	3
ఫిలిప్పీన్స్	1	1	3
తైవాన్	2	1	1
సింహళం	0	0	1
ఇరాన్	0	1	4
మలేసియా	3	1	4
దక్షిణకొరియా	1	4	1
సింగపూర్	0	1	0
థాయిలాండ్	1	2	1
పాకిస్తాన్	1	0	0
ఇండోనేసియా	0	0	1
ఇజ్రాయిల్	0	0	1

యన్ షిప్ పోటీలు 17, 18 తేదీలలో విశాఖపట్నంలో నిర్వహిస్తుంది. ఈ పోటీలు ఆంధ్ర యూనివర్సిటి అసెంబ్లీ హాలులో జరుపుతారు. పై తేదీలలో పాల్గొనే అభ్యర్థులకు వసతి సౌకర్యాలు కలుగచేస్తారు.

ఎంట్రీలను డిసెంబర్ 16వ తేదీ లోపుగా శ్రీ ఆర్. సత్యనారాయణ, వెయిట్‌లిఫ్టింగ్ రోడ్, ఆంధ్ర యూనివర్సిటి, వాల్తేరు పంపవలెను.

ఒంగోలులో శ్రీ కృష్ణన్ అభినందన సభ

ఒంగోలు, డిసెంబరు 13 — తొమ్మిదవ తేదీ ఉదయం ఇక్కడి మునిసిపల్ హైస్కూలు ఎదురుగా ఎడ్యుకేషన్ ఆఫీసు మైదానం తరపున దేవినేనికప్ టెన్నిస్ పోటీలో విజేతలయిన శ్రీ రామనాథ కృష్ణన్ అభినందన సభ జరిపారు. మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ కె. రామనాథం సభకు అధ్యక్షత వహించారు. పురప్రముఖులు, టెన్నిస్ క్రీడాప్రవీణులు శ్రీ కె. శ్రీనివాసశాస్త్రి దేవినేనికప్ పోటీల పుట్టుపూర్వోత్తరాలను వివరించారు.

అధ్యక్షులు తమ ప్రసంగంలో త్వరలోనే ఈ పాఠశాలకు టెన్నిస్ కోర్టు నిర్మించి ఇవ్వగలమని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

శ్రీ టి. రామమూర్తి వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసినది.

ధాన్యం ధరల పరిష్కారానికి ఉప సంఘం

నియామకం సముచితమని శ్రీ టి. గోపాలకృష్ణయ్య సూచన

తెనాలి, డిసెంబర్ 13 — ఆంధ్రప్రదేశ్ అరైస్ మిల్లింగ్ రైస్ మిల్లర్సు అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ తుమ్మల గోపాలకృష్ణయ్య నేడొక ప్రకటనలో ఇలా తెలియజేశారు:

"గతవారం రోజులనుంచి రైస్ మిల్లర్లు ధాన్యం కొనగోలును అసోసియేషన్ దేశంలో అలజడిరేగింది. పలితంగా ముఖ్యమంత్రి రైస్‌మిల్లర్లతో సంప్రతింపులు జరుపుతున్నారు. కాని రేట్లవిషయంలో ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు

"పేర్ల్‌టాప్పువారు, ఇన్కం టాప్పువారు కూడా అంగీకరించిన దిగుబడి మాటికి 60 నుంచి 70 లోపే అయినప్పుడు అసోసియేషన్ తరపున లెక్కలు చూపించి, అవసరకాదంటే ఇష్టంవచ్చిన మిల్లులో ధాన్యం ఆడించుకుని అన్నీ తేల్చుదామైతే ఇక సమస్యే వస్తాయి చేయకలిందిగాకూడా రైస్‌మిల్లర్లు పరిపాదించారు. అంతకంటే నిరసలాభాన తేల్చుదామికి ప్రక్రమమార్గ మేమంటుంది.

"పైగా అకాల వర్షంవల్ల ధాన్యం చాలా పాడైపోయినది. అందువల్ల మిల్లర్లకూ ప్రభుత్వానికీ రేట్లవిషయంలో విభేదిస్తే, ఆ సాగదనే అనుమానంకూడా లేకపోలేదు.

ధాన్యం యావత్తూ ప్రభుత్వమే కంట్రోలు చేయుటకు కొని, నాసిరకం ధాన్యం అంతా కస్టమరు మిల్లులలోనే ఆడించి ఎగుమతి చేయాలి. అందులో వచ్చిన నష్టం ప్రభుత్వమే భరించుకోవాలి. అన్యదేశాలకు నష్టం వుండదు.

మరి రెండుమూడు రోజులలో నాసిరకం ధాన్యం మార్కెట్టుకి రాబోతున్నది. కనుక, రైస్ మిల్లర్లు, ప్రభుత్వం ప్రతినిధులు, రైతులు, ఆహార నిపుణులతో కూడిన ఉప సంఘాన్ని వేసి రెండుమూడు జిల్లాలలో ధాన్యం మర ఆడించి దరలు మొదలయిన వాటిలో లాభనష్టాలను తేల్చడం ఎంతైనా అవసరం. ఇంతకు మిన్నంగా ఎలాంటి పరిష్కారాలు తీసుకున్నా అది అనేక ఇబ్బందులకు దారితీయక తప్పదనే విజ్ఞప్తి చేస్తున్నాను."

మహబూబాబాద్: ఇక్కడి మాధవ వైద్యవిధియం ఆవరణంలో మొన్న దన్వంతరి జయంతి జరిగినది. శ్రీమాన్ అమరవాది మధుసూదన ఆచార్య మాట్లాడారు,

గుంటూరు జిల్లాకు గోధుమల పరపరా

క్రమేణా తగ్గుదల

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, డిసెంబర్ 13— గుంటూరు జిల్లా సప్లయి ఆఫీసరు శ్రీ టి. మువిరత్నం నాయుడు నేడిక్కడ మాట్లాడుతూ ఈ నెలకు జిల్లాలో 22 టన్నుల గోధుమలను కేటాయించినట్లు తెలియజేశారు.

గుంటూరు జిల్లాలో గోధుమల దంపన్నిని క్రమేణా తగ్గించివేశారు. గత జనవరిలో అయిదు వందల టన్నులను నెలవారీగా ఈ నెలలో కేవలం 22 టన్నులను మాత్రమే కేటాయించారు.

అయితే, జిల్లాలో వాడకానికి వచ్చిన సగటు సప్లయి ఈ నెల కోటాలో తొమ్మిది వందల స్టాటుర్స్‌కు కేటాయించారు.

ఆఫీసు రికార్డులో పేజీల చించివేత

మంగళగిరిలో అయిదుగురి సస్పెన్షన్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి డిసెంబర్13— గుంటూరు జిల్లా మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో గల పర్మనెంట్ రికార్డు పుస్తకంలో కొన్ని పేజీలు చించివేసి పుస్తకాలు జిల్లా రిజిస్ట్రారుకు మొన్న సమాచారం చేరినది.

రిజిస్ట్రార్ హుటాహుటిని వచ్చి రికార్డులను కదిపి చేసి ఒక పుస్తకంలో సది పేజీలు చించివేసి పుస్తకాలు కనుగొన్నారు.

అధికారి వెంటనే ముగ్గురు గుమస్తాలను, ఇరువురు జమాబందీ సస్పెండ్ చేశారు. ఇంకా దర్యాప్తు జరుగుతున్నది.

మచిలీపట్నం సమీపంలో

లారీ ప్రమాదం: ఒకని మృతి

మచిలీపట్నం, డిసెంబరు 13— మచిలీపట్నంకు చెందిన పీలవర్ల సుబ్బారావు తన గేదెను, దూడను అమ్మకానికై గుర్లపల్లేపు సంతకు తోలుకుంటూ గురువారం నాడు మచిలీపట్నం-పెడపల మధ్య వారిపై లారీపోయిన పలితంగా వెంటనే మరణించాడు. లారీ జాడ ఇప్పటికీ తెలియలేదు. ఈ కేసును పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.



హైదరాబాద్, సికింద్రాబాదు
జంట నగరాలలోని వినియోగదారులకు
కొనుగోలు చేయుటలో కొంగ్రొత్త అనుభూతి

కల్పలత

ఒకేచోట సరసమయిన ధరలకు
నాణ్యతగల పలు రకముల వినియోగ
వస్తువులు దొరికే సహకార సంస్థ

సూపర్ బజార్

గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారిచే

నేడే ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవం

అధ్యక్షులు: శ్రీ తోట రామస్వామి సహకార శాఖామాత్యులు

పనిచేయు కాలం: ఉదయం 8 గం. నుంచి 11 గం. ల వరకు
కూరగాయల విభాగం: 9 గం. నుంచి మధ్యాహ్నం 12 గం. ల వరకు
సాయంత్రం 4 గం. నుంచి 8 గం. ల వరకు
ఇతర విభాగాలు: సాయంత్రం 4 గం. నుంచి 8 గం. ల వరకు

సోమవారం సెలవు

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., VIJAYAWADA-2
Editor: Narla Venkateswara Rao

ధరవరలు

విజయవాడ, డిసెంబర్ 13—

బియ్యం ధరలు

వంటర్లు (కిలికి) 100 కిలోగ్రా	78.02
అక్కుర్లు	62 45

ధాన్యం ధరలు

అక్కుర్లు 75 కిలోగ్రా	29.25
వంటర్లు (కిలికి)	35.25

అపరాలు

కందులు 100 కిలోగ్రా	76.00
మినుములు	147.00
పెసలు	111.00
శనగలు	—
వేరుశనగనూనె	391.00
వేరుశనగకాయ	134.78
వేరుశనగ పప్పు	197.50

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	340.00
పాతవి	430.00
పాలకొల్లులో కొత్తవి	320.00
పాతవి	420.00
అమలాపురం పాతవి	380.00
కొత్తవి	300.00

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, డిసెంబర్ 13—

వేరుశనగనూనె	382.00
వేరుశనగపిండి	42.00
వేరుశనగపప్పు	150.00
అముదం నూనె	340.00

బులియన్ మార్కెట్

పెండి 1 కిలోగ్రామ్	357.00
,, 10 గ్రాములు	3.65

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, డిసెంబర్ 13—

(శ్రీ కె. జయప్రకాశ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. (ఫోన్ నెం. 43939).

(ధరలు 100 కె. జి. లకు)

వరుపు	124.00	130.00
కందులు	80.00	82.00
ఎర్రకందులు	70.00	75.00
పెసలు	112.00	115.00
మినుములు	140.00	144.00
శనగలు	155.00	175.00
నల్ల ఉలవలు	53.00	54.00
బెల్లం	85.00	95.00
తైదులు	53.00	54.00
మిర్చి	350.00	425.00
చింతపండు	125.00	175.00
ఉల్లిగడ్డలు	45.00	57.00
జీలకర్రలు	132.00	138.00
నువ్వులు (తెల్ల)	190.00	240.00
ప్రత్తిగింజలు	72.00	78.00
పెద్దకందిపప్పు	115.00	118.00
చిన్న కందిపప్పు	102.00	110.00
పిరిశనపప్పు	125.00	128.00
దనియాలు	160.00	220.00
ఇలాకాయ	95.00	120.00
ఇలాకి పలుకులు (పెద్దవి)	205.00	212.00
ఇలాకి పలుకులు (చిన్నవి)	140.00	160.00
ఆముదాలు	150.00	155.00
మిరపపప్పు	134.00	155.0
పెసరపప్పు	148.00	150.00
వేరుశనగ నూనె	37.50	—
గోధుమలు	135.00	150.00
ఎర్ర గోధుమలు	105.00	110.00